VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : గురువారం, 27.08.2026

సంపుటి : 09 సంచిక : 79 , పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com

## పేదవాడి ఇంటి కోసం కేంద్రం నిధులు ఇవ్వక పోయినా వెనక్కి తగ్గం

- గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం కేంద్రం సహాయం అందిస్తుందన్న ఆశతో ఎదురు చూశాం
- ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు

10



### మిలాద్-ఉన్-నబి కార్యక్రమంలో

## టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ వెలుతురు ఆగస్టు 26:**

నిజామాబాద్ నగరంలోని ఖిల్లా రోడ్‌లో జూబ్లీ హోటల్ వద్ద నిర్వహించిన మిలాద్–ఉన్–నబి కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...ప్రవక్త మహమ్మద్ చూపిన శాంతి, సోదరభావం, మానవతా విలువలు సమాజానికి ఆదర్శమని ఆయన పేర్కొన్నారు.తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో, సోదర భావంతో జీవించాలని ఆకాంక్షించారు. మత సామరస్యం, పరస్పర గౌరవం, ఐక్యతను మరింత బలోపేతం చేయడమే సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతి నిధులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు, యువకులు



తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవా కేంద్రాలే డిజిటల్ మార్కెటింగ్ హబ్‌లు

- రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ మార్కెటింగ్ సేవల విస్తరణ
- మెటాతో కలిసి వీఎల్ఈలకు ప్రత్యేక శిక్షణ
- కొత్త పోర్టల్, టోల్‌ఫ్రీ సేవలను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 26:**

తెలంగాణలోని ప్రతి మీ సేవా కేంద్రాన్ని డిజిటల్ మార్కెటింగ్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. స్థానిక వ్యాపారులకు డిజిటల్ ప్రచార అవకాశాలను చేరువ చేయడమే లక్ష్యంగా మీ సేవా–మెటా సంయుక్త కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని షెరటాన్




2

హోటల్‌లో బుధవారం మీ సేవా డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ రెండో దశ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 140 మందికి పైగా మీ సేవా విలేజ్ లెవల్ ఎంటర్‌ప్రెన్యూర్లు (వీఎల్ఈలు) హాజరయ్యారు. వీరికి 'డిజిటల్ బిజినెస్ అంబాసిడర్లుగా' ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.

### భూ భారతి'

## మంత్రులకు వజ్రాల హారతి



- భూ భారతి అవకతవ కలపై రాహుల్ గాంధీకి లేఖ
- సెప్టెంబరు 5, 6 తేదీల్లో పెద్ద ఎత్తున నిరసన దీక్షలు
- ప్రభుత్వం స్పందించకుంటే అసెంబ్లీ ముట్టడి - బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిషేధిత భూముల జాబితా (22A)ను అడ్డుపెట్టుకుని లక్షల కోట్ల రూపాయల కుంభకోణానికి తెరలేపిందని భారతీయ జనతా పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అంతేకాకుండా రాష్ట్రంలో జరుగుతున్న భూ బదిలీలు, చీకటి ఒప్పందాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఎలాంటి కారణం లేకుండా కొన్ని భూములను 2A జాబితా నుంచి తొలగించి, మరికొన్ని కొత్త భూములను అందులో చేర్చడం ద్వారా

2

## దోరకుంట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం

**సూర్యాపేట వెలుతురు ఆగస్టు 26:**

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దోరకుంట సమీపంలోని హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై తెల్లవారు జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కంటైనర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో ప్రాణనష్టం సంభవించడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన ప్రయాణికుల జీవితాలు మార్గమధ్యంలోనే విషాదాంతం కావడం హృదయవిదారకమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు ఈ అపార విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ప్రమాదంలో గాయపడిన ప్రతి ఒక్కరికీ సకాలంలో అత్యుత్తమ వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, చికిత్స విషయంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా చూడాలని సూచించారు.క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆకాంక్షించారు.

## తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగుకు భారీ ప్రోత్సాహం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

- వరి సాగుకు లాభదాయక ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ
- సూర్యాపేట జిల్లాలో ఇంటిగ్రేటెడ్ ఆయిల్‌పామ్ హబ్ ఏర్పాటుకు రిలయన్స్ ఆసక్తి
- కోదాడ—హుజూర్‌నగర్ నుంచే ఆయిల్‌పామ్ విస్తరణకు శ్రీకారం చుట్టాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచన



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**

2

## పెట్టుబడులను ఆకర్షించేలా ఇన్వెస్ట్ తెలంగాణ



2

- నిపుణులతో కమిటీల ఏర్పాటు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026–ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణలో భాగంగా ప్రజాభవన్‌లో తక్షణమే ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.

## 22A నిషేధిత భూముల కుంభకోణంపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి

- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్
- వేల కోట్ల రూపాయల భూదందా వెనుక ఉన్న కుట్రదారులెవరో తేల్చాలి
- సిట్టింగ్ జడ్జి విచారణ లేదా సీబీఐ దర్యాప్తునకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమా?



- ధరణి, భూభారతిల పేరుతో దోపిడీ చేస్తూ ఢిల్లీకి మూటలు పంపుతున్నారు..!

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**

9

### క్రమశిక్షణ విషయంలో హైక్ కమాండ్

## నిర్ణయానికి మేమందరం కట్టుబడి ఉంటాం

- క్రమ శిక్షణ విషయంలో రేవంత్ రెడ్డి, నేను పార్టీకి కట్టుబడి ఉంటాం
- ముఖ్యమంత్రి కి వ్యతిరేకంగా, పార్టీకి వ్యతిరేకంగా నేను ఎక్కడ మాట్లాడలేదు
- కష్ట పడ్డ కార్యకర్తలకు న్యాయం చేయాలని మాత్రమే నేను మాట్లాడిన
- కొండా మురళి నాకు ఎదురుపడ్డాడు
- కొండా మురళి రాకకు నాకు ఎలాంటి సంబంధం లేదు
- తెలంగాణలో ఆంధ్ర మీడియా పెత్తనం ఎక్కువైంది
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు క్రమశిక్షణ విషయంలో హైక్ కమాండ్ నిర్ణయానికి మేమందరం కట్టుబడి ఉంటాం, క్రమ శిక్షణ విషయంలో రేవంత్ రెడ్డి, నేను పార్టీకి కట్టుబడి ఉంటాం, ముఖ్యమంత్రి కి వ్యతిరేకంగా, పార్టీకి వ్యతిరేకంగా నేను ఎక్కడ మాట్లాడలేదు, కష్ట పడ్డ కార్యకర్తలకు న్యాయం చేయాలని మాత్రమే నేను మాట్లాడిన, పార్టీ బలోపేతం కోసం నేను మాట్లాడిన, కానీ పార్టీని



బలహీన పరిచే విధంగా నేను మాట్లాడలేదు, అందరం కలిసి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా లక్ష్యం, నేను మాట్లాడిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల రూల్స్ మారినవి, అభివృద్ధి నిధుల కోసమే నేను భట్టి దగ్గరకు వచ్చాను, కొండా మురళి నాకు ఎదురుపడ్డాడు, కొండా మురళి రాకకు నాకు ఎలాంటి సంబంధం లేదు, తెలంగాణలో ఆంధ్ర మీడియా పెత్తనం ఎక్కువైంది, నాలాంటి నికార్స్ అయినా నేతను ఆంధ్ర మీడియా కంట్రోల్ చేయలేదు, తెలంగాణ లో ఆంధ్ర మీడియా చానల్స్ నా లాంటి సీనియర్లపై అసత్య కథనాలు రాస్తున్నాయి, నాపై అసత్య కథనాలు ప్రచారం చేస్తే సంగతి చూస్తా, నేను నేను తలుచుకుంటే ఛానల్ పెడతా 100 పేపర్లు, చానల్స్ పెడతా.

### డిసెంబర్‌లో తెలంగాణలో..

## 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్' 8 వ ఎడిషన్!

- కేంద్ర క్రీడామంత్రిత్వ శాఖ సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- రూ.22 కోట్లు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం
- హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ వేదికలుగా క్రీడాపోటీల నిర్వహణ
- దేశం నలుమూలల నుంచి 6వేలకు పైగా క్రీడాకారులు పాల్గొనే అవకాశం



2

**వెలుతురు న్యూఢిల్లీ 26 ఆగస్టు, 2026:**

## పండగ సాయన్న జయంతి, వర్ధంతుల అధికారిక నిర్వహణపై ప్రభుత్వానికి ముదిరాజ్ సంఘం నేతల కృతజ్ఞతలు

- పండగ సాయన్న జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వానికి ముదిరాజ్ సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు.
- ఈ మేరకు రాష్ట్ర ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో

4



ముదిరాజ్ సంఘం నాయకులు

## భూ భారతి' మంత్రులకు వజ్రాల హారతి

పాలకులే స్వార్థ ప్రయోజనాల కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. కుట్రలు జరగట్లేదని ముఖ్యమంత్రి బుకాయిస్తున్నారని, కానీ ఈ కుట్రదారులు ఎవరో ప్రభుత్వం బహిర్గతం చేయాలని నిలదీశారు.రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన బినామీ, షెల్ కంపెనీలకు సుమారు 15 వేల కోట్ల రూపాయల ఆస్తులు అక్రమంగా బదిలీ అయ్యాయని, క్యాబినెట్ మంత్రిగా ఉంటూ సొంత కంపెనీలకు లబ్ధి చేకూర్చుకోవడం దారుణమని మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. గత ప్రభుత్వంలో 'ధరణి' పేరుతో జరిగిన దోపిడీని తీవ్రంగా విమర్శించిన కాంగ్రెస్ నాయకులు, నేడు అదే విధానాన్ని 'భూ భారతి' పేరుతో మంత్రులకు వజ్రాల హారతిగా మలుచుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రం నుంచి ప్రతి నెలా 200 కోట్ల రూపాయలు ఢిల్లీలోని రాహుల్ గాంధీకి ముడుపులుగా వెళ్తున్నాయంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారని, ఈ ఆరోపణలపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ భారీ అవినీతి వ్యవహారంపై రాహుల్ గాంధీకి ఇంగ్లీష్, తెలుగు భాషలలో బహిరంగ లేఖను విడుదల చేసినట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు. కేవలం చేతిలో రాజ్యాంగం పుస్తకం పట్టుకుని తిరగడం కాకుండా, రాష్ట్రంలో తమ ప్రభుత్వం చేస్తున్న ఈ అక్రమాలపై రాహుల్ గాంధీ బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. 2014కు ముందు, ఆ తర్వాత ఉన్న 22A భూముల జాబితాపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, అక్రమ ఆస్తుల బదిలీ, షెల్ కంపెనీల లావాదేవీలపై సీబీఐతో లేదా సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ (ఫోరెన్సిక్ ఆడిట్) జరిపించాలని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీజేపీ పక్షాన ఆయన పట్టుబట్టారు.

### ప్రభుత్వం స్పందించకుంటే అసెంబ్లీ ముట్టడి

రాష్ట్రంలో భూ భారతి 22A (నిషేధిత భూముల జాబితా) అంశానికి సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులపై గత నెల రోజులుగా కొనసాగుతున్న పోరాటాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించినట్టు బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద వచ్చే నెల 5, 6 తేదీల్లో బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, భూములను నిషేధిత జాబితాలో చేర్చబడిన బాధితులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన దీక్షలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించి భూ భారతి 22A, సమస్యపై చర్యలు తీసు కోకపోతే బీజేపీ పక్షాన 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమాల్లో బీజేపీ కార్యకర్తలు భారీగా పాల్గొని తెలంగాణ ప్రజల పక్షాన పోరాడాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## డిసెంబర్‌లో తెలంగాణలో.. 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్' 8 వ ఎడిషన్!

- తెలంగాణకు అవకాశం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**వెలుతురు న్యూఢిల్లీ 26 ఆగస్టు, 2026:**

భారతదేశ యువశక్తికి సరైన క్రీడాసదుపాయాలను, అవసరమైన ప్రోత్సాహాన్ని కల్పించి.. వారిలోని శక్తిసామర్థ్యాలకు పదునుపెట్టడంతోపాటుగా వారికి క్రీడారంగంలో ఉజ్వలమైన భవిష్యత్తును అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తోంది. ఇందుకోసం గత 12 ఏళ్లుగా వివిధ కార్యక్రమాలను, పథకాలను తీసుకొచ్చింది. 'ఖేలో ఇండియా' కార్యక్రమం ద్వారా.. దేశంలోని యువ క్రీడాశక్తిని ప్రోత్సహించేందుకు దేశవ్యాప్తంగా.. 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్', 'ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్', 'ఖేలో ఇండియా పారా గేమ్స్', 'ఖేలో ఇండియా వింటర్ గేమ్స్', 'ఖేలో ఇండియా బీచ్ గేమ్స్', 'ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్', 'ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్' వంటి క్రీడాపోటీల నిర్వహణ ద్వారా క్రీడాకారులు తమలో దాగిఉన్న క్రీడా ప్రతిభను, తమలోని నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఒక వేదికను ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు జరిగిన 24 ఎడిషన్ల 'ఖేలో ఇండియా ' పోటీల్లో దేశం నలుమూలల నుంచి 60 వేల మందికి పైగా క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పరంపరలో భాగంగా.. ఈ ఏడాది జరగనున్న 8వ ఎడిషన్ 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్' ను తెలంగాణలో నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ వేదికగా ఈ పోటీలను నిర్వహించనున్నారు. వేదికగా నిర్వహించనున్నారు. ఈ ఎడిషన్‌లో మొత్తం 25 క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఆతిథ్య రాష్ట్రమైన తెలంగాణ.. ఒక స్థానిక క్రీడను ప్రతిపాదించవచ్చు. దీంతోపాటుగా మరో కొత్త క్రీడను కూడా ఈ ఈవెంట్లో ఆడించనున్నారు. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 6వేల మంది స్పోర్ట్స్ పర్సన్స్ పాల్గొంటారని అంచనా.ఈ 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్' నిర్వహణకోసం.. కేంద్ర ప్రభుత్వం రూ.22 కోట్లను విడుదల చేసింది. ఈ క్రీడాపోటీలను రాష్ట్ర ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (SAI), నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ (NSF), స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (SGFI), సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, ఖేలో ఇండియా పథకం అడ్ హక్ కమిటీ, స్టీరింగ్ కమిటీల సంయుక్త నిర్వహణలో.. నిర్వహించనున్నారు.ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ను తెలంగాణకు కేటాయించడం పట్ల.. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా.. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు ధన్యవాదాలు తెలియజేశారు. భారత యువతలో అపారమైన క్రీడా ప్రతిభ ఉందని, వారికి తగిన క్రీడా సదుపాయాలు కల్పించడం, అవసరమైన ప్రోత్సాహాన్ని అందించడం, ప్రతిభను వెలితీయడంలో గత ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం వహించాయన్నారు. స్పోర్ట్స్ బడ్జెట్ ను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని పేర్కొన్నారు. 2014లో కేంద్రంలో మోదీ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత.. స్పోర్ట్స్ బడ్జెట్ కేటాయింపులు పెరిగాయని, ఖేలో ఇండియా వంటి పథకాల ద్వారా దేశంలోని మారుమూల ప్రాంతాలలో ఉన్న క్రీడా ప్రతిభకు సరైన ప్రోత్సాహం లభిస్తోందన్నారు.'ఖేలో ఇండియా' స్కీమ్ లో భాగంగా.. తెలంగాణలో కూడా దాదాపు రూ.30 కోట్లతో క్రీడా సదుపాయాలను కల్పన జరిగిందని, అందులో రూ.11.5 కోట్లతో ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో సింథటిక్ ట్రాక్, సింథటిక్ టెన్నిస్ కోర్ట్, మహిళలకోసం ప్రత్యేక స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలను కల్పించారని, మరో రూ.18.5 కోట్లతో రాష్ట్రంలోని వివిధ పట్టణాలలో క్రీడా సదుపాయాలను కల్పించారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో 33 ఖేలో ఇండియా సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేషనల్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద మరో రూ.8.5 కోట్లను తెలంగాణలో క్రీడాభివృద్ధికి ఖర్చు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఖేలో ఇండియా స్కీమ్, టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (TOPS), అసిస్టెన్స్ టు నేసనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్స్(ANSFs), స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (SAI) స్కీమ్ వంటి పథకాలు క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలనిస్తున్నాయి. తెలంగాణకు చెందిన అంతర్జాతీయ బాక్సర్ నిఖత్ జరీన్.. టాప్స్ ప్రోగ్రామ్ సహాయంతో ఇవాళ భారతదేశ కీర్తిపతాకను రెపరెపలాడిస్తోంది. ఈ పథకం ద్వారా ఆమెకు అత్యాధునిక శిక్షణతోపాటుగా అంతర్జాతీయ ఈవెంట్లలో పాల్గొని అనుభవం గడించేందుకు ప్రోత్సాహం లభించింది. తెలుగు తేజం.. బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు కూడా.. టాప్స్ కార్యక్రమం ద్వారా.. అంతర్జాతీయ స్థాయి శిక్షణ, సపోర్టింగ్ స్టాఫ్ సహకారంతో.. ఒలింపిక్స్ మెడల్ సాధించింది. క్రీడారంగంలో ఆమె రాణిస్తున్న తీరును ప్రోత్సహిస్తూ.. కేంద్ర ప్రభుత్వం 2015లో పద్మశ్రీ, 2020లో పద్మభూషణ్ అవార్డును అందించింది. ఇలాంటి క్రీడాకారులెందరికో.. కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. 2014కు ముందు మొత్తం 23 ఒలింపిక్స్ ఎడిషన్లలో.. 23 పతకాలు సాధించగా.. 2014 నుంచి 2024 వరకు మూడు ఎడిషన్లలో 15 పతకాలు సాధించాం. పారాలింపిక్స్ లోనూ.. 2014కు ముందు దేశం కేవలం 8 పతకాలు సాధించగా.. 2014 నుంచి 2024 పారాలింపిక్స్ లో.. 52 పతకాలు సాధించాం. 2014కు ముందు దేశంలో స్పోర్ట్స్ బడ్జెట్ రూ.1,219 కోట్లుండగా.. 2025-26లో ఇది రూ.3,794 కోట్లకు పెరిగింది. దేశంలో 2014కు ముందు రూ.191 కోట్ల విలువైన 38 స్పోర్ట్స్ ప్రాజెక్టులుండగా.. ఈ 12 ఏళ్లలో.. 350 స్పోర్ట్స్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు పూర్తయ్యాయి. వీటి విలువ రూ.3,181 కోట్లు. మరోవైపు, ఆగస్టు 29న నేషనల్ స్పోర్ట్స్ డే ను పురస్కరించుకుని.. గురువారం (ఆగస్టు 27న).. దేశవ్యాప్తంగా 'ఖేల్ కీ బాత్, పీఎం కే సాథ్' పేరుతో ఖేలో ఇండియా సంవాద్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించనున్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి జిల్లా నుంచి.. 2 కాలేజీల చొప్పున 1,500 లకు పైగా కాలేజీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రీడలు, ఫిట్‌నెస్ తో పాటు యువత నేతృత్వంలో దేశ నిర్మాణానికి సంబంధించిన అంశాల మీద గౌరవ ప్రధానమంత్రి మోదీ గారు.. వర్చువల్ గా ప్రసంగించడంతోపాటు క్రీడల పట్ల యువత ఆలోచనలు, ఆకాంక్షల గురించి వారితో మాట్లాడి తెలుసుకోనున్నారు.

## మీ సేవా కేంద్రాలే డిజిటల్ మార్కెటింగ్ హబ్‌లు

హైదరాబాద్ గచ్చిబౌలిలోని షెరటాన్ హోటల్‌లో బుధవారం మీ సేవా డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ రెండో దశ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కొత్త సాంకేతికతను స్వీకరించడంలో తెలంగాణ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. సమర్థవంతమైన పౌర సేవలను అందించడంలో రాష్ట్రం ప్రత్యేక గుర్తింపు సాధించిందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 5 వేలకుపైగా మీ సేవా కేంద్రాలు ఉన్నాయని వివరించారు. వీటి ద్వారా స్వీట్ షాపుల నుంచి టెక్స్ టైల్ స్టోర్స్, నైపుణ్య వృత్తిదారులు, ఇతర చిన్న వ్యాపారులకు డిజిటల్ మార్కెటింగ్ అవకాశాలను చేరువ చేయవచ్చని వెల్లడించారు. వ్యాపారులు తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు ఈ సేవ ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. మీ సేవా కేంద్రాలు పౌర సేవలకే పరిమితం కాకుండా ప్రజలకు డిజిటల్ అవగాహన కల్పించి, ఆదాయ అవకాశాలను పెంచే వేదికలుగా మారాలని తెలిపారు. కొత్త ఆలోచనలు, సేవలు, వ్యాపార అవకాశాలను తెలంగాణ ఎప్పుడూ స్వాగతిస్తుందని వెల్లడించారు. ప్రజల ఆదాయం, దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఇవి దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని తొలుత హైదరాబాద్‌లోని జీహెచ్‌ఎంసీ/క్యూర్ పరిధిలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టారు. సుమారు 120 మంది మీ సేవా వీఎల్‌ఈలకు డిజిటల్ మార్కెటింగ్, సోషల్ మీడియా ప్రకటనలపై శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన వారిలో 10 మందికిపైగా ఇప్పటికే ప్రత్యక్ష డిజిటల్ ప్రకటనల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. స్థానిక వ్యాపారులకు ఇప్పటివరకు 17కుపైగా ప్రకటనలను రూపొందించి ప్రచురించారు. ఈ కార్యక్రమంతో వీఎల్‌ఈలకు కొత్త ఆదాయ మార్గం అందుబాటులోకి వచ్చింది. స్థానిక వ్యాపారులు వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వేదికల్లో తక్కువ వ్యయంతో తమ ఉత్పత్తులు, సేవలను ప్రచారం చేసుకునే అవకాశం ఏర్పడింది.తొలి దశలో మంచి ఫలితాలు రావడంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరిస్తున్నారు. రెండో దశలో ప్రతి జిల్లా నుంచి నలుగురు నుంచి ఐదుగురు చొప్పున వీఎల్‌ఈలను ఎంపిక చేశారు. డిజిటల్ మార్కెటింగ్‌పై ప్రాథమిక అవగాహన, ఆసక్తి, స్థానిక వ్యాపారులతో సమర్థంగా సంప్రదించే సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేపట్టారు.శిక్షణ పొందిన వీఎల్‌ఈలు తమ జిల్లాల్లో 'డిజిటల్ బిజినెస్ అంబాసిడర్లుగా' పనిచేస్తారు. స్థానిక వ్యాపార అవసరాలను గుర్తించడం, డిజిటల్ మార్కెటింగ్ ప్రయోజనాలను వివరించడం, ప్రకటనల రూపకల్పనలో సహకరించడం, సరైన లక్ష్య వినియోగదారులను గుర్తించడం వంటి సేవలను అందిస్తారు. వ్యాపార విస్తరణలోనూ నిరంతర సహకారం అందించనున్నారు.

### మెటాతో ఎంఓయూ

కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్‌డీ), ఐటీ అండ్ సీ శాఖ, మెటా సంస్థ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీంతో మీ సేవా డిజిటల్ మార్కెటింగ్ కార్యక్రమంలో రెండు సంస్థల భాగస్వామ్యం అధికారికంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో మీ సేవా కమిషనర్, ఈఎస్‌డీ అధికారి టి.రవి కిరణ్, ఐఎఫ్‌ఎస్, మెటా మేనేజింగ్ డైరెక్టర్, కంట్రీ హెడ్ అరుణ్ శ్రీనివాస్, స్ట్రాటజిక్ ప్రోగ్రామ్స్ అండ్ పార్ట్‌నర్‌షిప్స్ హెడ్ దివ్య ఖేమాని వధేరా, మీడియా, ట్రావెల్ అండ్ సర్వీసెస్ ఎకోసిస్టమ్ వర్టికల్ హెడ్ రిషాద్ చిందమడ తదితరులు పాల్గొన్నారు.

కొత్త పోర్టల్, హెల్ప్‌లైన్ ప్రారంభం

స్థానిక వ్యాపారులు మీ సేవా ద్వారా నేరుగా డిజిటల్ మార్కెటింగ్ సహాయం కోరేలా కొత్త సదుపాయాన్ని మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు.



పోర్టల్: meeseva.telangana.gov.in
టోల్‌ఫ్రీ నంబర్లు: 1100 / 1800-425-1110

ఈ సేవతో వ్యాపారులకు అందుబాటు ధరల్లో డిజిటల్ మార్కెటింగ్ అవకాశాలు లభిస్తాయి. వినియోగదారులు తమ ప్రాంతంలోని ఉత్పత్తులు, సేవలను సులభంగా గుర్తించగలుగుతారు. వీఎల్‌ఈలకు అదనపు ఆదాయ మార్గం ఏర్పడుతుంది. రాష్ట్రంలో డిజిటల్ వ్యాపార వ్యవస్థ మరింత బలోపేతం కానుంది.శిక్షణ పొందిన ప్రతి వీఎల్‌ఈ తొలుత ఒక వ్యాపారంతో పని ప్రారంభించి, ఆ తర్వాత పది, వంద వ్యాపారాలకు సేవలను విస్తరించేలా ముందుకు సాగాలని ప్రభుత్వం సూచించింది. ప్రతి జిల్లాలో శిక్షణ పొందిన డిజిటల్ మార్కెటింగ్ వీఎల్‌ఈలు అందుబాటులో ఉండాలన్నది లక్ష్యమని వెల్లడించింది. ప్రతి స్థానిక వ్యాపారికి తక్కువ వ్యయంతో డిజిటల్ ప్రచార సహాయం అందుబాటులోకి తేవాలని స్పష్టం చేసింది. ఈ కార్యక్రమం అమలులో భాగస్వాములైన ఈఎస్‌డీ–మీ సేవా బృందం, మెటా ప్రతినిధులు, వీఎల్‌ఈల సేవలను మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు.

## తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగుకు భారీ ప్రోత్సాహం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**

- **కోదాడ–హుజూర్‌నగర్‌ను ఆయిల్‌పామ్ ప్లాంటేషన్–ప్రాసెసింగ్ క్లస్టర్‌కు ప్రారంభ కేంద్రంగా పరిశీలించాలని రిలయన్స్‌కు సూచన**
- **సూర్యాపేటతో పాటు ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలను అనుసంధానిస్తూ భారీ ఆయిల్‌పామ్ కారిడార్‌కు ప్రణాళిక**
- **రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖేతన్ మోదీ నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందంతో మంత్రుల కీలక సమావేశం**
- **సమావేశంలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**
- **"రైతును వరి నుంచి మరో పంటవైపు మళ్లించాలంటే సూచనలు మాత్రమే సరిపోవు.. వరికంటే మెరుగైన ఆదాయం, మార్కెట్ భరోసా ఉండాలి" —— ఉత్తమ్**
- **పంట చేతికొచ్చిన వెంటనే కొనుగోలు–ప్రాసెసింగ్ వ్యవస్థ సిద్ధంగా ఉంటేనే పంటల వైవిధ్యీకరణ విజయవంతం —— ఉత్తమ్**
- **తోటల నుంచి ప్రాసెసింగ్, రిఫైనరీ, అనుబంధ పరిశ్రమల వరకు 'ఫార్మ్ టు ఇండస్ట్రీ' వ్యవస్థకు ప్రణాళిక**
- **ఫ్రెష్ ఫ్రూట్ బంచెస్ నుంచి క్రూడ్ పామ్ ఆయిల్, పామ్ కెర్నల్ ఆయిల్ ఉత్పత్తి వరకు సమగ్ర ప్రాసెసింగ్ వ్యవస్థపై చర్చ**
- **భవిష్యత్తులో సబ్బులు, పామ్ ఆధారిత వినియోగ వస్తువులు, పారిశ్రామిక ఉత్పత్తుల తయారీకి అవకాశం**
- **ఎల్‌నినో పరిస్థితులు.. వర్షపాతంలో అనిశ్చితి నేపథ్యంలో పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యం**
- **జలాశయాలకు అనిశ్చిత ప్రవాహాల నేపథ్యంలో నీటి వినియోగ సామర్థ్యం కలిగిన లాభదాయక పంటల వైపు రైతులను ప్రోత్సహించాలి —— మంత్రులు**
- **తెలంగాణలో ప్రస్తుతం 3,12,275 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు**
- **రాష్ట్రవ్యాప్తంగా 65,691 మంది రైతులు ఆయిల్‌పామ్ సాగులో భాగస్వామ్యం**
- **NMEO-OP అమలుకు ముందు 46,325 ఎకరాల్లో ఉన్న ఆయిల్‌పామ్.. మిషన్ ద్వారా అదనంగా 2,65,950 ఎకరాలకు విస్తరణ**
- **ఆయిల్‌పామ్ విస్తరణకు ఇప్పటివరకు రూ.515.84 కోట్ల వ్యయం**
- **2023 డిసెంబర్ తర్వాత కొత్తగా సుమారు 1.29 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు**
- **2026–27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు మరో 21,230 ఎకరాల్లో ఆయిల్‌పామ్ విస్తరణ**
- **సూర్యాపేట జిల్లాలో ప్రస్తుతం సుమారు 5,753 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు**
- **భారీ ప్రాసెసింగ్ యూనిట్‌కు అవసరమైన ముడిసరుకు కోసం సూర్యాపేట–ఖమ్మం–కొత్తగూడెం జిల్లాల అనుసంధానంపై అధ్యయనం**
- **ఆయిల్‌పామ్ తోటల వయస్సు, ఉత్పాదకత, భవిష్యత్ FFB లభ్యత, రవాణా, కలెక్షన్ సెంటర్లు, నర్సరీలపై క్షేత్రస్థాయి అధ్యయనం చేయనున్న రిలయన్స్**
- **తోటలు పెరిగే కొద్దీ ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని దశలవారీగా విస్తరించేలా ప్రణాళిక**
- **ఒకసారి తోట స్థిరపడితే దాదాపు 30 సంవత్సరాల వరకు రైతుకు ఆదాయం అందించే సామర్థ్యం ఆయిల్‌పామ్‌కు ఉందని అధికారుల వెల్లడి**
- **"రైతుకు ఆదాయం.. సాగునీటికి పొదుపు.. రాష్ట్రానికి పరిశ్రమ" లక్ష్యంగా ఆయిల్‌పామ్ విస్తరణ —— ఉత్తమ్**
- **ఆయిల్‌పామ్ విస్తరణతో సాగునీటి వనరులపై ఒత్తిడి తగ్గడంతో పాటు రైతులకు స్థిరమైన ఆదాయం**
- **వరి ధాన్యం కొనుగోలు, రవాణా, మిల్లింగ్, నిల్వపై ప్రభుత్వానికి ఉన్న భారీ భారాన్ని క్రమంగా తగ్గించేందుకు పంటల వైవిధ్యీకరణ**
- **తెలంగాణ ఆయిల్‌పామ్ కార్యక్రమంతో ప్రస్తుతం 14 కంపెనీల అనుసంధానం**
- **జిల్లాల వారీగా ఆయిల్‌పామ్ విస్తీర్ణం, ఉత్పత్తి, సబ్సిడీలు, భవిష్యత్ FFB లభ్యతపై రిలయన్స్‌కు పూర్తి సమాచారం ఇవ్వాలని అధికారులకు ఆదేశం**
- **త్వరలో కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, ఖమ్మం, కొత్తగూడెం ప్రాంతాల్లో రిలయన్స్ ప్రతినిధుల క్షేత్రస్థాయి పర్యటన**
- **ప్రణాళిక కార్యరూపం దాల్చితే కోదాడ–హుజూర్‌నగర్–సూర్యాపేట తెలంగాణ 'ఫార్మ్ టు ఇండస్ట్రీ ఆయిల్‌పామ్ కారిడార్'కు కేంద్రబిందువు**
- **వంటనూనెల దిగుమతులపై దేశ ఆధారపడటాన్ని తగ్గించే జాతీయ లక్ష్యంలో తెలంగాణ కీలక పాత్ర —— ఉత్తమ్ కుమార్ రెడ్డి**

## పెట్టుబడులను ఆకర్షించేలా ఇన్వెస్ట్ తెలంగాణ

బుధవారం నాడు మహాత్మా పూలే ప్రజాభవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. సీనియర్ అధికారి ఆధ్వర్యంలో ఈ వార్ రూమ్ పర్యవేక్షణ బాధ్యతలను సీఎస్ పటిష్టం చేయాలని సూచించారు. సమ్మిట్ కోసం ఏర్పాటు చేసిన వివిధ కమిటీలలో అవసరమైన నిపుణులను కీలక అధికారులను తీసుకోవలని ఆయన చెప్పారు. గతంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల ప్రస్తుత పురోగతిపై సమగ్ర విశ్లేషణ చేసేందుకు ప్రత్యేకంగా కమిటీకి బాధ్యతలు అప్పగించాలన్నారు. డిసెంబర్ లో జరగనున్న సమ్మిట్ కోసం దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తృతంగా రోడ్ షోలు నిర్వహించి పెట్టుబడిదారులను ఆకర్షించాలని చెప్పారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సమ్మిట్ పనుల పురోగతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రోజుకు కనీసం ఒక గంట కేటాయించి రోజువారీ సమీక్షలు నిర్వహించాలని, ప్రతి కమిటీకి కేటాయించిన బాధ్యతలను టైమ్‌లైన్ ప్రకారం పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.



# హైదరాబాద్ విమోచన చరిత్రను ప్రతి ఇంటికీ చేరుస్తాం

- **బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్ డా. బూర నర్సయ్య గౌడ్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**

తెలంగాణ ప్రాంతం దశాబ్దాలుగా వివక్షకు, అణచివేతకు గురైందని, దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల రక్తచరిత్ర నుంచి తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17నే విమోచనం లభించిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్ డా. బూర నర్సయ్య గౌడ్ స్పష్టం చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాం పాలన కింద ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో సెప్టెంబర్ 17ను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తుంటే, పోరాటానికి కేంద్రబిందువైన తెలంగాణలో మాత్రం అమరవీరులకు అధికారిక గుర్తింపు ఇవ్వకపోవడం చారిత్రక అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో 1969 తొలిదశ ఉద్యమంలో 369 మంది, మలిదశలో దాదాపు 1,200 మంది బలిదానాలు చేశారని, రాష్ట్రం ఏర్పడి 13 ఏళ్లు గడుస్తున్నా అమరవీరుల స్థూపానికి తాళాలు వేసి ఉండటం, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. సుందర్‌లాల్ కమిటీ నివేదిక ప్రకారం విమోచన పోరాటంలో సుమారు 20 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, నిజాం పాలన ముగిసినా గడీల రాజకీయ సంస్కృతి కొనసాగుతోందని బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. తెలంగాణ విమోచన పోరాటం ఏ ఒక్క మతానికో సంబంధించింది కాదని, నిజాం అకృత్యాలకు వ్యతిరేకంగా కలం పట్టిన ముస్లిం జర్నలిస్ట్ షోయబుల్లా ఖాన్‌ను రజాకార్లు పొట్టనబెట్టుకున్న ఉదంతమే ఇందుకు నిదర్శనమని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓటు బ్యాంకు, అప్పీజ్మెంట్ రాజకీయాల కోసం ఎంఐఎంకు తలొగ్గి చారిత్రక వాస్తవాలను వక్రీకరిస్తున్నాయని, మరోవైపు కమ్యూనిస్టు పార్టీలు కూడా తమ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అధికారికంగా విమోచన ఉత్సవాలు నిర్వహిస్తోందని, అదే స్ఫూర్తితో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సూచనల మేరకు విమోచన చరిత్రను ప్రతి గడపకూ చేర్చేందుకు 'తెలంగాణ విమోచన ఉత్సవ కమిటీ' ఆధ్వర్యంలో సమగ్ర కార్యాచరణను రూపొందించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన సాధన కోసం బీజేపీ తరపున 7 ప్రధాన డిమాండ్లను ఆయన రాష్ట్ర ప్రభుత్వం ముందుంచారు.

- **సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలి.**
- **విమోచన ప్రదాత సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారీ స్మారక చిహ్నం 'స్టాచ్యూ ఆఫ్ లిబరేషన్ – తెలంగాణ'ను హైదరాబాద్‌లో నెలకొల్పాలి.**
- **అంతర్జాతీయ ప్రమాణాలతో 'తెలంగాణ విమోచన మ్యూజియం' ఏర్పాటు చేయాలి.**
- **ప్రతి జిల్లా కేంద్రంలో 'తెలంగాణ విమోచన స్మృతి కేంద్రం' నిర్మించాలి.**
- **తెలంగాణ విమోచన చరిత్రను అధికారిక పాఠ్యపుస్తకాలలో చేర్చాలి.**
- **అమరవీరులు, ఉద్యమకారుల సమగ్ర జాబితాను రూపొందించి వారికి, వారి కుటుంబాలకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాలి.**
- **వీరబైరాన్‌పల్లి, పరకాల (డెక్కన్ జలియన్‌వాలాబాగ్), కడవెండి, జోడేఘాట్, నిర్మల్, నల్గొండ వంటి చారిత్రక ప్రాంతాలను కలుపుతూ 'తెలంగాణ విమోచన పర్యాటక సర్క్యూట్'ను అభివృద్ధి చేయాలి.**
- **అదేవిధంగా, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం బీజేపీ 5 కీలక ప్రతిజ్ఞలను ప్రకటించిందని తెలిపారు:**
- **రజాకార్ రాజకీయ వారసత్వ కలయిక అయిన ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ కూటమికి చరమగీతం పాడటం.**
- **శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రమంతటా పన్నులు, చట్టాల అమలులో సమానత్వం ఉండేలా "ఒకే రాష్ట్రం – ఒకే రూల్" విధానాన్ని తీసుకురావడం.**
- **తరతరాలుగా కొనసాగుతున్న గడీల, కుటుంబ రాజకీయాలకు ముగింపు పలికి నిజమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడం.**
- **వేల కోట్ల అవినీతి, అరాచకం, అణచివేత పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించడం.**
- **ఆత్మగౌరవంతో కూడిన సంపూర్ణ అభివృద్ధి చెందిన తెలంగాణను బీజేపీ ద్వారానే సాధించడం.**



ఈ ఉద్యమ కార్యాచరణలో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గారు, కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి గారు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గారు తదితరుల చొరవతో కేంద్ర ప్రభుత్వం పరేడ్ గ్రౌండ్స్‌లో అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాలను నిర్వహించింది. అదేవిధంగా ఈ ఆగస్టు 27న వీరబైరాన్‌పల్లిలో, సెప్టెంబర్ 2న పరకాల అమర ధామంలో అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సెప్టెంబర్ 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 17న కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ల ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పోరాటమని, పార్టీలు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ చరిత్ర పునరుజ్జీవన యజ్ఞంలో భాగస్వామ్యం కావాలని డా. బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి

- **చేయూత పెన్షన్లపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వం**
- **బహుభాషల్లో ఆడియో, వీడియోలు, పాటల రూపంలో ప్రచారం**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**

తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత సామాజిక భద్రతా పెన్షన్లకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 31వ తేదీ వరకు అవకాశం ఉందని ప్రభుత్వం వెల్లడించింది. గడువు సమీపిస్తున్న నేపథ్యంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునేలా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలను చేపడుతోంది.

సామాజిక భద్రత, ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్లు అర్హులైన వర్గాలకు ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయి. అర్హత ఉన్నప్పటికీ సమాచారం లేకపోవడం లేదా దరఖాస్తు చేసుకోకపోవడం వల్ల ఏ ఒక్కరూ ఈ పథకం ప్రయోజనానికి దూరం కాకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను రూపొం దించింది.ఈ ప్రచారంలో భాగంగా మంత్రి సీతక్క ఆదేశాల మేరకు సెర్ప్ (SERP) ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో చేయూత పెన్షన్లపై అవగాహన కల్పించేలా తెలుగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో ఆడియోలు, వీడియోలు, పాటలను రూపొందించి విడుదల చేసింది. స్థానిక ప్రజల భాష, యాస, జీవన విధానానికి దగ్గరగా ఉండేలా రూపొందించిన ఈ ప్రచార సామగ్రి ద్వారా చేయూత పెన్షన్ల అర్హత, దరఖాస్తు ప్రక్రియ, చివరి తేదీ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తోంది.గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోనూ అర్హులైన వారందరికీ సమాచారం చేరేలా మీడియా, సామాజిక మాధ్యమాలు, స్థానిక ప్రచార కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సెర్ప్ కోరింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామీణ స్థాయి సిబ్బంది కూడా ఈ ప్రచారంలో భాగస్వాములై అర్హులైన వారిని



గుర్తించి దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించింది.దరఖాస్తు గడువు ఈ నెల 31వ తేదీతో ముగియనున్నందున అర్హత ఉన్న వారు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. అర్హత ఉన్న ఒక్క వ్యక్తి కూడా దరఖాస్తు చేసుకోకుండా మిగిలిపోకుండా ప్రజలు, మీడియా, సామాజిక మాధ్యమాల సహకారంతో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది.

## PMFME సీడ్ క్యాపిటల్‌లో తెలంగాణకు ప్రథమ బహుమతి



- **మహిళా సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషికి జాతీయ స్థాయి గుర్తింపు: మంత్రి సీతక్క**
- **సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, సెర్ప్ డైరెక్టర్ (ఫామ్) ఎన్. రజిత, సెర్ప్ అధికారులు, సిబ్బంది, జిల్లా స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందిని అభినందించిన మంత్రి సీతక్క**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, వారిని స్వయం ఉపాధి నుంచి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (PMFME) పథకంలోని సీడ్ క్యాపిటల్ కాంపోనెంట్‌ను స్వయం సహాయక సంఘాలకు సమర్థవంతంగా అందించడంలో తెలంగాణ రాష్ట్రానికి "బెస్ట్ పెర్ఫార్మింగ్ స్టేట్ – ఫస్ట్ రన్నర్ అప్" అవార్డు లభించింది. న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన MoFPI–PMFME నేషనల్ కాన్‌క్లేవ్–2026లో కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ చేతుల మీదుగా తెలంగాణ తరపున సెర్ప్ డైరెక్టర్ (ఫామ్) ఎన్. రజిత ఈ అవార్డును అందుకున్నారు.ఈ జాతీయ అవార్డు మహిళా సంఘాలను కేవలం పొదుపు, రుణాలకే పరిమితం చేయకుండా, వారికి మూలధనం అందించి ఉత్పత్తి, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్ రంగాల్లో ఆర్థికంగా ఎదిగేలా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానానికి దక్కిన గుర్తింపు అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు, సెర్ప్ అధికారులు, సిబ్బందికి ఆమె అభినందనలు తెలిపారు.ఈ అవార్డు ఒక శాఖకు లేదా కొంతమంది అధికారులకు మాత్రమే దక్కిన గౌరవం కాదని, రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యుల కృషి, సెర్ప్ సిబ్బంది క్షేత్రస్థాయి శ్రమ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయానికి లభించిన గుర్తింపు అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.PMFME పథకం అమలులో కీలకంగా పనిచేసిన సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, సెర్ప్ డైరెక్టర్ (ఫామ్) ఎన్. రజిత, సెర్ప్ అధికారులు, సిబ్బంది, జిల్లా స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందిని మంత్రి సీతక్క ప్రత్యేకంగా అభినందించారు, మహిళా సంఘాలకు సీడ్ క్యాపిటల్ అందించి, ఆ నిధులను ఉత్పాదక ఆర్థిక కార్యకలాపాలకు మళ్లించేలా పనిచేసిన ప్రతి ఒక్కరి కృషి ప్రశంసనీయమన్నారు.మహిళా సంఘాలు ఇప్పటికే నిర్వహిస్తున్న చిన్నతరహా ఆహార ఉత్పత్తి వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకునేందుకు ప్రారంభ పెట్టుబడిగా అందించే ఆర్థిక సహాయమే సీడ్ క్యాపిటల్. ముడి పదార్థాల కొనుగోలు, యంత్రాలు, పరికరాలు, ప్యాకేజింగ్, ఉత్పత్తి సామర్థ్యం పెంపు వంటి అవసరాలకు ఈ నిధులను వినియోగించుకోవచ్చు. మహిళా సంఘాలు తమ ఉత్పత్తులను స్వయంగా తయారు చేసి, ప్రాసెస్ చేసి, ప్యాక్ చేసి మార్కెట్ చేసుకునే స్థాయికి ఎదగడానికి ఇది తోడ్పడుతుంది.తెలంగాణలో PMFME సీడ్ క్యాపిటల్‌ను మహిళా సంఘాల అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా ఈ జాతీయ స్థాయి గుర్తింపు సాధ్యమైందని మంత్రి సీతక్క తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో మహిళలకు చేరవేయడంతో పాటు, ఆర్థిక కార్యకలాపాలకు అనుసంధానం చేయడంలో సెర్ప్ యంత్రాంగం కీలక పాత్ర పోషించిందన్నారు.మహిళలను కేవలం కుటుంబ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడే స్థాయిలో కాకుండా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నడిపించే ఉత్పత్తిదారులు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ఇందిరా మహిళా శక్తి లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. మహిళల చేతుల్లోకి మూలధనం అందించడం, వారి ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడం, వ్యాపారాలను విస్తరించేందుకు అవసరమైన సహకారం అందించడం ద్వారా ఈ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. PMFME వంటి కేంద్ర పథకాలను ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంతో అనుసంధానం చేస్తూ మహిళలకు మరిన్ని ఆర్థిక అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. మహిళా సంఘాలు చిన్న వ్యాపారాల నుంచి విలువ ఆధారిత ఉత్పత్తులు, ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు, బ్రాండెడ్ ఉత్పత్తుల వరకు విస్తరించి బలమైన వ్యాపార సంస్థలుగా ఎదగాలని ఆకాంక్షించారు. తెలంగాణ మహిళా సంఘాల సామర్థ్యానికి దేశవ్యాప్తంగా లభించిన ఈ గుర్తింపు మరింత మంది మహిళలకు స్ఫూర్తిగా నిలవాలని, మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారత దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి మరింత ప్రోత్సాహాన్ని అందించాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

## కాసు శేషమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన సీఎం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**

జూబ్లీహిల్స్ JRC కన్వెన్షన్ లో మాజీ మంత్రి కాసు కృష్ణారెడ్డి మాతృమూర్తి శేషమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, కాసు శేషమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన సీఎం, శేషమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు జైవీర్ రెడ్డి, రాజేష్ రెడ్డి, నాగరాజు, మాజీ ఎంపీ అంజన్



కుమార్ యాదవ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ కోటింరెడ్డి వినయ్ రెడ్డి, తదితరులు.

## నాగోల్‌లో శ్రీ శ్రీ మహంకాళి పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం నాగోల్‌లో శ్రీ శ్రీ మహంకాళి పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ శ్రీ మహంకాళి పోచమ్మ అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో ఆధ్యాత్మికతతో పాటు ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజల



జీవితాల్లో సుఖశాంతులు, సౌభాగ్యం వెల్లివిరియాలని, ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రెస్ నోట్...26.08.26

- **విజయవాడలో కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న నేషనల్ బీసీదళ్, తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధ్యక్షులు డి.వి.వి. సత్యనారాయణ**

**విజయవాడ వెలుతురు ఆగస్టు 26:**

బుధవారం రోజున ఉదయం విజయవాడలో కనకదుర్గ అమ్మవారిని నేషనల్ బీసీ దళ్, తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు డివివి. సత్యనారాయణ గారు, విఐపి బ్రేక్ లో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించి,వేద పండితుల ఆశీర్వచనం తీసుకుని, ఈ సందర్భంగా అమ్మవారిని ప్రార్థిస్తూ తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, అలాగే దేశ, రాష్ట్ర ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో జీవించాలని ,సకాలంలో వర్షాలు కృషి దేశ, రాష్ట్రాలలో ఉన్న రైతులందరూ సుభిక్షంగా ఉండాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో పేద ప్రజలందరికీ ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అందించే విధంగా సుపరిపాలనతో ప్రజల అందరికీ సంక్షేమ ఫలాలు అందే విధంగా దేశ ,రాష్ట్ర నాయకులు, అధికారులు



అందరూ కూడా మంచి పరిపాలన అందించాలని, అమ్మవారి ప్రార్థించారు మన దేశ ఉన్న ప్రజల అందరి మీద అమ్మవారి సంపూర్ణ అనుగ్రహం ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు...

# ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ – పూర్తి పారదర్శకంగా లాటరీ

- ఆగస్టు 28 నుంచి 31 వరకు నిర్వహణ
- యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం
- వదంతులను నమ్మవద్దు ...మధ్యవర్తులకు ఆస్కారం లేదు
- హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వి.పి గౌతం

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 26:**

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో భాగంగా హైదరాబాద్ పరిధిలో నిర్మించనున్న ఇండ్ల కేటాయింపు లాటరీ ప్రక్రియ ఈ నెల 28 నుంచి 31 వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రతి రోజూ నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు చొప్పున 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నాలుగు రోజుల పాటు ఈ ప్రక్రియను చేపట్టనున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ విపి గౌతం తెలిపారు. ఈ లాటరీ ప్రక్రియనంతటినీ యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని, ఎటువంటి అనుమానాలు, అపోహలకు తావివ్వకుండా పూర్తి పారదర్శకంగా లాటరీ డ్రా తీసేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థలాభావం భద్రతా ఏర్పాట్లు తదితర కారణాల వలన లాటరీ కేంద్రాల్లోకి దరఖాస్తు దారులందరినీ అనుమతించలేమని, అయితే, ఆయా కేంద్రాల వద్ద లాటరీ జరుగుతున్న తీరును ప్రజలందరూ స్క్రీన్లపై వీక్షించేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లాటరీ ప్రక్రియ ప్రత్యక్ష ప్రసారాన్ని tghb.telangana.gov.in వెబ్ సైట్ లోనూ హౌసింగ్ డిపార్ట్ మెంట్ సోషల్ మీడియా హ్యాండిల్స్ tghd.official తో ఉన్న ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ ల ద్వారా చూడవచ్చని ఆయన వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ పథకం కింద ఇండ్లు కావాలనుకునే వారి నుంచి ఈ నెల 15 వరకు దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. వచ్చిన దరఖాస్తులన్నిటినీ పరిశీలించడమే కాకుండా, అనర్హులుగా గుర్తించిన వారి నుంచి అభ్యంతరాలను కూడా తీసుకుని పరిష్కరించినట్లుగా వైస్ ఛైర్మన్ వి పి గౌతం తెలిపారు.

**లాటరీ షెడ్యూల్**

**ఆగస్తు 28 వ తేదీ**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం గండిమైసమ్మ ఫంక్షన్ హాల్ లోనూ, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోయినపల్లి లోని మల్లారెడ్డి గార్డెన్స్ లో, రాజేంద్రనగర్ మైలార్ దేవులపల్లి కు చెందిన లాటరీని లక్ష్మీగుడ పొదుపు సంఘం హాల్ లోనూ , నాంపల్లి నియోజకవర్గం రెడ్ హిల్స్ లోని వెట్స్ గార్డెన్ లో నిర్వహిస్తారు.

**ఆగస్టు 29 వ తేదీ**

ఖైరతాబాద్ ఎంఎల్యే కాలనీకి సంబంధించిన లాటరీని కుమంరభీం ఆదివాసీ భవన్ సేవాలాల్ బంజారా భవన్ లో నూ, కూకటపల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి కమ్యూనిటీ హాల్ లోనూ, అంబర్ పేట నియోజకవర్గం లాటరీని మహరాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్ లోనూ, బహదూర్ పుర నియోజకవర్గం లోని ఎస్ డి ఆర్ పెర్ల్ ప్యాలెస్ లో నిర్వహిస్తారు.

**30 వ తేదీ**

శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని రాయదుర్గం ప్రాజెక్టు లాటరీ ని గచ్చిబౌలిలోని నిర్మిత కేంద్ర ప్రాంగణంలోనూ, మలక్ పేట నియోజకవర్గానికి చెందిన లాటరీని చంపాపేటలోని సాదియా ఫంక్షన్ హాల్ లో నూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లాటరీని బండ్లగూడ రాజీవ్ స్వగృహ కమ్యూనిటీ హాల్ లోనూ, మేడ్చల్ నియోజకవర్గం లాటరీని పోచారం స్వగృహ కమ్యూనిటీ హాల్ లో నిర్వహిస్తారు.

**31 వ తేదీ**

మల్కాజిగిరి కౌకూర్ ప్రాజెక్టు లాటరీ ప్రక్రియను ఆల్వాల్ విబిఆర్ గార్డెన్స్ లోనూ, సనత్ నగర్ పాటిగడ్డ లాటరీని హెవన్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లోనూ, మహేశ్వరం జల్ పల్లి ప్రాజెక్టు లాటరీనీ బడంగిపేట్ ప్రజా భవన్ లోనూ, కార్వాన్ కుల్సుంపుర ప్రాజెక్టు లాటరీని నిర్వహిస్తారు. దళారీలకు ఆస్కారం లేదు అపోహలను, వదంతులను నమ్మవద్దు ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో సిఫారసులు, మధ్యవర్తుల ప్రమేయం అనేది ఉండదని పూర్తి పారదర్శకంగా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు లోబడే ఫ్లాట్ల కేటాయింపు ప్రక్రియ జరుగుతుందని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ స్పష్టం చేశారు . ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో అన్ని అర్హతలున్నప్పటికీ లాటరీ లోతమ పేరు రాకున్నా దరఖాస్తుదారులు దిగులు పడవద్దనీ, తదుపరి విడతలో నిర్మించే టవర్స్ అర్హులుగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం చేపడుతున్నవి పైలట్ ప్రాజెక్టు మాత్రమే అని, మొత్తం లక్ష ఇండ్లను నిర్మిస్తామని ఆయన తెలిపారు. అంతే కాకుండా అనర్హులైన దరఖాస్తు దారులు కూడా, ప్రభుత్వం త్వరలో ప్రకటించే ఎంఐజి హౌసింగ్ పథకంలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సొంత ఇండ్లు కల్పించాలన్న పనిచేస్తున్నదని పేర్కొన్నారు. ఈ పథ కంలో లాటరీలో ఇండ్లు రాకున్నా ఇండ్లు ఇప్పిస్తామంటూ కొంత మంది మధ్యవర్తులు చెపుతున్నారని జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి ఆధార రహితమైన ప్రచారాలను నమ్మవద్దనీ, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు ఎవరనీ ఆశ్రయించవద్దనీ ఆయన సూచించారు. ఇండ్లు ఇప్పిస్తామని ఎవరైనా చెప్పినా నమ్మవద్దనీ ఆయన అన్నారు. పూర్తి పారదర్శకంగా అర్హులైన దరఖాస్తు దారులకే ఇండ్లను కేటాయిస్తామనీ, ఈవిషయంలో ఏమైనా సందేహా లుంటే ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ 040 24603572 కు ఫోన్ చేయవ చ్చనీ, ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నా ఆ సమాచారాన్ని కూడా కాల్ సెంటర్ ద్వారా తమ దృష్టికి తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అధిక రద్దీ రైల్వే మార్గాలకు నాలుగు లైన్లు..

# దేశ రైలు రవాణాలో కీలక మలుపు

**న్యూఢిల్లీ వెలుతురు ఆగస్టు 26:**

దేశంలో అత్యధిక రైలు రద్దీ ఉన్న ఏడు కీలక మార్గాలను నాలుగు లైన్లుగా విస్తరించే ప్రణాళికను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు. దేశవ్యాప్తంగా ప్రయాణికులు, సరుకు రవాణా పెరుగుతున్న నేపథ్యంలో రైల్వే నెట్‌వర్క్ సామర్థ్యాన్ని భారీగా పెంచేందుకు ఈ విస్తరణ చేపడుతున్నట్లు తెలిపారు.దేశంలోని ఏడు హై-డెన్సిటీ రైల్వే మార్గాలు దాదాపు 11 వేల కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. మొత్తం రైల్వే నెట్‌వర్క్‌లో ఇవి కేవలం 16 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, దేశ వ్యాప్తంగా జరుగుతున్న రైలు రవాణాలో సుమారు 41 శాతం ఈ మార్గాల ద్వారానే జరుగుతోంది. దీంతో ఈ మార్గాల్లో అదనపు రైల్వే లైన్ల ఏర్పాటు అత్యంత ప్రాధాన్యంగా మారింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైల్వే మౌలిక వసతులను ఆధునీకరించడంలో భాగంగా హై-డెన్సిటీ నెట్‌వర్క్ మొత్తాన్ని నాలుగు లైన్లుగా అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తోంది. దీనివల్ల అత్యంత రద్దీగా ఉన్న మార్గాల్లో మరిన్ని రైళ్లను నడిపేందుకు వీలు కలగడంతో పాటు ప్రయాణికులు, సరుకు రవాణా సామర్థ్యం గణనీయంగా పెరగనుంది.

**ఏడు కీలక మార్గాలు**

నాలుగు లైన్లుగా అభివృద్ధి చేయనున్న హై-డెన్సిటీ మార్గాల్లో ప్రధాన నగరాలు, పారిశ్రామిక ప్రాంతాలను అనుసంధానించే కీలక రూట్లు ఉన్నాయి.

**అవి:**

- ఢిల్లీ–హౌరా
- హౌరా–చెన్నై
- చెన్నై–ముంబై
- ముంబై–ఢిల్లీ
- ఢిల్లీ–చెన్నై
- ముంబై–హౌరా
- ఢిల్లీ–గువాహటి

ఈ మార్గాలపై రైల్వే లైన్ల విస్తరణ పూర్తయితే రైళ్ల రాకపోకలకు మరింత స్థలం లభిస్తుంది. ప్రస్తుతం రద్దీ కారణంగా పరిమితంగా ఉన్న రైళ్ల సంఖ్యను భవిష్యత్తులో పెంచేందుకు ఇది దోహదపడనుంది.

**ప్రయాణికులు, సరుకు రవాణాకు ఊతం**

దేశ ఆర్థిక వ్యవస్థ విస్తరిస్తున్న కొద్దీ ప్రయాణికుల రద్దీతో పాటు సరుకు రవాణా కూడా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో రైల్వే నెట్‌వర్క్ సామర్థ్యాన్ని ముందుగానే పెంచడం అవసరమని కేంద్రం భావిస్తోంది. నాలుగు లైన్ల వ్యవస్థతో ప్రయాణికుల రైళ్లు, ఎక్స్‌ప్రెస్ రైళ్లు, సరుకు రైళ్లను మరింత సమర్థంగా నిర్వహించే అవకాశం ఏర్పడుతుంది.అదనపు సామర్థ్యం వల్ల రైళ్ల రాకపోకల్లో సమయపాలన మెరుగుపడటంతో పాటు సరుకు రవాణా వేగం పెరిగే అవకాశం ఉంది. దేశంలోని ప్రధాన నగరాలు, వాణిజ్య కేంద్రాలు, పారిశ్రామిక ప్రాంతాల మధ్య కనెక్టివిటీ మరింత బలోపేతం కానుంది.

**పర్యావరణ పరిరక్షణకు రైల్వే ప్రాధాన్యం**

రైల్వే రవాణా ఆర్థికంగా మాత్రమే కాకుండా పర్యావరణ పరంగా కూడా ప్రయోజనకరమని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. రోడ్డు రవాణాపై ఒత్తిడిని తగ్గిస్తూ తక్కువ రవాణా వ్యయంతో ఎక్కువ మంది ప్రయాణికులు, భారీ మొత్తంలో సరుకును తరలించేందుకు రైల్వే వ్యవస్థ కీలకంగా ఉంటుందని వివరించారు.హై-డెన్సిటీ మార్గాల నాలుగు లైన్ల విస్తరణ ద్వారా దేశ రైల్వే వ్యవస్థకు దీర్ఘకాలిక సామర్థ్యం లభించనుంది. పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలు, సరుకు రవాణా డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న ఈ విస్తరణ అధిక సామర్థ్యం, తక్కువ రవాణా వ్యయం, పర్యావరణహిత రవాణా లక్ష్యాలకు దోహదం చేయనుంది.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దే విస్తృత ప్రణాళికలో ఈ హై-డెన్సిటీ రూట్ల నాలుగు లైన్ల అభివృద్ధి కీలకమైన భాగంగా నిలవనుంది.




# నేపాల్ వరదల్లో చిక్కుకున్న తెలంగాణ వాసుల సహాయార్థం హెల్ప్‌లైన్ ఏర్పాటు

**న్యూఢిల్లీ, వెలుతురు ఆగస్టు 26:**

నేపాల్‌లో సంభవించిన భారీ వరదల కారణంగా అక్కడ చిక్కుకున్న లేదా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ వాసులకు అవసరమైన సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది.నేపాల్‌లోని పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అక్కడ ఉన్న తెలంగాణ వాసులకు అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ మరియు సమన్వయ కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.నేపాల్‌లో ఉన్న తెలంగాణ వాసులకు అవసరమైన సహాయం అందించేందుకు తెలంగాణ భవన్ అధికారులు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ (MEA),ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయం తో పాటు ఇతర సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తున్నారు.నేపాల్‌లో ఉన్న తెలంగాణకు చెందిన యాత్రికులు, పర్యాటకులు లేదా ఇతర వ్యక్తులతో సంప్రదింపులు జరపలేకపోతున్న కుటుంబ సభ్యులు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించవచ్చు.సహాయక చర్యల సమన్వయాన్ని సులభతరం చేసేందుకు సంబంధిత వ్యక్తుల పేరు, పాస్‌పోర్ట్ వివరాలు, మొబైల్ నంబర్, నేపాల్‌లో ప్రస్తుతం ఉన్న లేదా చివరిగా తెలిసిన ప్రాంతం, ట్రావెల్/టూర్ ఆపరేటర్ వివరాలు, కుటుంబ సభ్యుల సంప్రదింపు వివరాలను హెల్ప్‌లైన్ అధికారులకు అందించాలి.

**హెల్ప్‌లైన్ నంబర్లు:**

**శ్రీమతి వందన**
**పీఎస్ టు రెసిడెంట్ కమిషనర్ & లైజన్ హెడ్**
**మొబైల్: 9871999044**

**శ్రీ సి.హెచ్. చక్రవర్తి**
**పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్**
**మొబైల్: 9949351270**

**శ్రీ జి. రక్షిత్ నాయక్**
**లైజన్ ఆఫీసర్**
**మొబైల్: 9618597969**

నేపాల్‌లో ఉన్న తెలంగాణ వాసులకు అవసరమైన సహాయం అందించేందుకు హెల్ప్‌లైన్ అధికారులు అందుబాటులో ఉంటారు. హెల్ప్‌లైన్‌కు అందే విజ్ఞప్తులను ప్రాధాన్యతా ప్రాతిపదికన సంబంధిత కేంద్ర ప్రభుత్వ విభాగాలు, ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన సహాయం అందించేందుకు సమన్వయం చేస్తారు. నేపాల్‌లోని పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన తదుపరి చర్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటుంది.

# స్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్, రీస్కిల్లింగ్‌లో భాగస్వామ్యం అవ్వండి






- స్కిల్ క్యాపిటల్ గా తెలంగాణను తీర్చి దిద్దేందుకు కలిసి రండి
- పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్ బాబు పిలుపు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**

తెలంగాణను స్కిల్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్, రీస్కిల్లింగ్ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా పరిశ్రమలకు అవసరమైన 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా తెలంగాణ యువతను తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. బుధవారం బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణాలో బోయింగ్, లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ (ఎల్ఎల్ఎఫ్), సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (సీఐటీడీ) సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన 'బోయింగ్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్'ను విజయవంతంగా పూర్తి చేసిన యువత, దివ్యాంగులు, వెటరన్స్ కు ఆయన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... టెక్నాలజీ, ఏఐ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కూడా ఎప్పటికప్పుడు మారుతున్నాయన్నారు. ఆ దిశగా యువతను తీర్చిదిద్దాలంటే ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనా సంస్థలు, నిపుణులు, విద్యా సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య అంతరాన్ని తగ్గించాలనే సంకల్పంతో రాష్ట్రంలో స్కిల్లింగ్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేస్తున్నామన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నామన్నారు. ఆధునిక, పరిశ్రమ ఆధారిత శిక్షణను అందించేందుకు ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అకడమిక్ కరిక్యులమ్‌లో అవసరమైన మార్పులు, చేర్పులు చేయడంతో పాటు అనేక కొత్త కోర్సులకు శ్రీకారం చుట్టామన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఇందుకోసం పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలతో కలిసి పనిచేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. యువత తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపర్చుకుంటూ భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో బోయింగ్, లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ ప్రతినిధులు ప్రవీణ, యశోద, రష్మీ ప్రభ మిశ్రా, బితుపాన్ బోరా, రత్న శేఖర్ రెడ్డి, ఓం దేవ్, డా. విజయ్ కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ముంబై తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం





- 15 రోజుల్లో ముంబైలో సమావేశం నిర్వహిస్తామని హామీ

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**


హైదరాబాద్‌లోని తెలంగాణ అమరవీరుల స్తూపం (అమరజ్యోతి) వద్ద తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ప్రతినిధులతో ముంబై తెలంగాణ ఉద్యమకారుల బృందం బుధవారం సమావేశమైంది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ముంబైలో నిర్వహించిన ఉద్యమాలు, ఆందోళనలు, ర్యాలీలు తదితర కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, పత్రికా కథనాలు, ఇతర ఆధారాలను కమిటీకి సమర్పించింది.తెలంగాణలోని ఉద్యమకారులకు అందుతున్నట్లుగానే ముంబైలో ఉద్యమించిన అర్హులైన వారికి కూడా తగిన గుర్తింపు, న్యాయం కల్పించాలని ప్రతినిధులు కోరారు. సమస్యలను సానుకూలంగా పరిశీలించిన కమిటీ సభ్యులు ముంబై ఉద్యమకారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. 15 రోజుల్లో ముంబైలో సమావేశం నిర్వహించి అక్కడి ఉద్యమకారుల వివరాలు, సమస్యలను పరిశీలిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి చెందిన గౌరవ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరాం గారు, గౌరవ మాజీ ఎమ్మెల్సీ సభావత్ రాములు నాయక్ గారు, గౌరవ కమిటీ సభ్యులు మోతె శోభన్ రెడ్డి గారు పాల్గొన్నారు.తెలంగాణ ఉద్యమ సంఘీభావ వేదిక స్టీరింగ్ కమిటీ సభ్యులు అక్కనపెల్లి దుర్గేష్, ఏలిజాల శ్రీనివాస్, బత్తుల లింగం, పొట్ట వెంకటేష్, గుండారపు శ్రీనివాస్‌తోపాటు మొత్తం 25 మంది ప్రతినిధుల బృందం సమావేశంలో పాల్గొంది. ముంబైలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో పాల్గొన్న ప్రతి అర్హుడికి గుర్తింపు కల్పించే వరకు తమ ప్రయత్నాలు కొనసాగిస్తామని ప్రతినిధులు తెలిపారు.

# పండగ సాయన్న జయంతి, వర్ధంతుల అధికారిక నిర్వహణపై ప్రభుత్వానికి ముదిరాజ్ సంఘం నేతల కృతజ్ఞతలు

- బుధవారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు.

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**

పండగ సాయన్న జయంతి, వర్ధంతుల అధికారిక నిర్వహణపై ప్రభుత్వం వారం రోజుల్లోనే నిర్ణయం తీసుకోవడం పట్ల ముదిరాజ్ సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం బహుజన వర్గాల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు.పండగ సాయన్న జయంతి, వర్ధంతుల తేదీల గుర్తింపు మొదలుకొని వాటిని అధికారికంగా నిర్వహించే స్థాయికి తీసుకురావడంలో రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకున్నారని ముదిరాజ్ సంఘం నేతలు తెలిపారు. మంత్రి శ్రీహరి నేతృత్వంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పండగ సాయన్న జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేయడం, అనంతరం ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ప్రకటించడం, దానికి అనుగుణంగా ప్రభుత్వం అధికారిక నిర్ణయం తీసుకోవడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పిలువబడే పండగ సాయన్న బహుజనుల కోసం పోరాడి, తన ప్రాణాలను త్యాగం చేసిన గొప్ప పోరాట యోధుడని బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. సామాజిక న్యాయం, పేదలు–బహుజనుల పట్ల ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు.పండగ సాయన్న చరిత్రను, ఆయన పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేసేలా జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకమని ముదిరాజ్ సంఘం నేతలు పేర్కొన్నారు.పండగ సాయన్న జయంతి, వర్ధంతులను అధికారికంగా ప్రకటించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిలకు ముదిరాజ్ సంఘం నేతలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం పండగ సాయన్నకు, ఆయన ఆశయాలకు ప్రభుత్వం ఇచ్చిన గౌరవానికి ప్రతీక అని అన్నారు.



# ప్రమాదాల నిలయంగా ఫతేపూర్ రహదారి

- పట్టించుకోని అధికారులు
- గుంతలమయంగా మారిన శంకర్‌పల్లి–వికారాబాద్ ప్రధాన రోడ్డు
- వర్షం వస్తే చెరువును తలపిస్తున్న బ్రిడ్జి ప్రాంతం
- నిత్యం తప్పుతున్న ప్రమాదాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న యంత్రాంగం



**శంకర్‌పల్లి, వెలుతురు ఆగస్టు 26 :**

శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఫతేపూర్ గ్రామం వద్ద శంకర్‌పల్లి–వికారాబాద్ ప్రధాన రహదారి దుస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ కీలక రహదారి ప్రస్తుతం పూర్తిగా అధ్వానంగా మారింది. రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**చిన్నపాటి వర్షానికే 'చెరువు'గా బ్రిడ్జి ప్రాంతం**

కనీస డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో ఫతేపూర్ బ్రిడ్జి ప్రాంతంలో వర్షపు నీరు రోడ్డుపైనే నిలిచిపోతోంది. చిన్నపాటి వర్షం కురిసినా ఈ ప్రాంతం ఓ చిన్న చెరువును తలపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటితో నిండిన గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గత కొన్ని రోజులుగా ఇక్కడ అనేక మంది ప్రయాణికులు కిందపడి గాయపడ్డారని వార్తా కథనాలు స్పష్టం చేస్తున్నాయి.

**అధికారుల నిర్లక్ష్యంపై వార్డు ప్రజల ఆగ్రహం**

రహదారి అధ్వానంగా మారి ప్రాణాలు గాల్లో దీపాల్లా మారుతున్నా, సంబంధిత అధికారులు మాత్రం కంటితుడుపు చర్యలు కూడా చేపట్టడం లేదు. కనీసం గుంతలను



మట్టితోనైనా పూడ్చాలన్న కనీస ఆలోచన అధికారులకు లేకపోవడంపై ఫతేపూర్ వార్డ్ ప్రజలు, వాహనదారులు తీవ్ర ఆగ్రహం చేస్తున్నారు. సమస్యపై ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**శాశ్వత పరిష్కారం చూపాలి**

ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

తాత్కాలికంగా గుంతలను పూడ్చడంతో పాటు, వర్షపు నీరు రోడ్డుపై నిలవకుండా శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి తృటిలో తప్పుతున్న ప్రమాదాల నుండి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

# నేడు ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద మహాధర్నా ఉపాధ్యాయులు విజయవంతం చేయాలి

- రంగారెడ్డి జిల్లా టీఎస్ యుటిఎఫ్ కోశాధికారి డాక్టర్ జగన్నాథం పిలుపు

**మంచాల వెలుతురు ఆగస్టు 26:**

మంచాల మండలం కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ రంగారెడ్డి జిల్లా కోశాధికారి డాక్టర్ జగన్నాథం మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం టిజిఈజెఎసి ఆధ్వర్యంలో27ఆగస్టు2026 గురువారం ఇందిరాపార్కుధర్నాచౌక్ దగ్గర మహాధర్నా నిర్వహిస్తున్నాం అని అన్నారురంగారెడ్డి జిల్లా మేడ్చల్ జిల్లా మరియు హైదరా బాద్ జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు సంయుక్తంగా హైదరాబాద్ ఇందిరాపార్క్‌లోనిధర్నా చౌక్ వద్ద ఈ మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారుఉద్యోగులు.ఉ పాధ్యాయులకు సంబంధించిన పిఆర్ సి అమలు పెండింగ్‌లోఉన్న డీఏల విడుదలసిపిఎస్ ర ద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ జీవో25 అమలు జీవో190 ప్రకారం రావాల్సిన అలవెన్సుల చెల్లింపు టిఈటి వెయిటేజీ మార్కుల తగ్గింపు.పెండింగ్ ప్రమోషన్లు ఉద్యోగుల ఇతర న్యాయమైన సమస్యల పరిష్కారం వంటి ప్రధాన డిమాండ్ల సాధనకై ఈమహాధర్నాచేపడుతున్నట్లు తెలిపారు ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ఈసంయు క్త మహాధర్నాకు రంగారెడ్డి మేడ్చల్ మరియు హైదరాబాద్ జిల్లాల ఉద్యోగులు ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీజీ ఈజెఏసి నాయకులు



పిలుపునిచ్చారు ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ మంచాల మండల అధ్యక్షులు డాక్టర్ ఆజ్మత్ ఖాన్ మండలప్ర ధాన కార్యదర్శి తుల్జారామ్ ఉపాధ్యక్షులు మండలయాదయ్య శ్యామల కోశాధికారి ప్రభు గోపాల్ మజహరుల్ల ఖాన్ జిల్లా కౌన్సిలర్లు మోతిలాల్ వెంకట్ నర్సయ్య రూబీనా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంప్రదాయ రుచులకు 'ఎన్99 కాకతీయ కిచెన్స్' ఘన ప్రారంభోత్సవం

**రంగారెడ్డి జిల్లా, వెలుతురు ఆగస్టు 26:**

తెలంగాణ సంప్రదాయ వంటకాల రుచులను అందించాలనే ఉద్దేశంతో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఎన్99 కాకతీయ కిచెన్స్' ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొని కిచెన్స్‌ను ప్రారంభించి నిర్వాహ కులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్99 కాకతీయ కిచెన్స్‌లో తెలంగాణ సంప్రదాయ వంటకాలైన బగారా రైస్, బోటి, మటన్, చికెన్‌తో పాటు ఇంటి వంటకాల మాదిరిగా రుచికరమైన పలు రకాల వంటకాలను అందించనున్నట్లు నిర్వాహకులు గుడాల నరేష్ మాట్లాడుతూ నాణ్యమైన పదార్థాలతో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ వంటకాలను తయారు చేయనున్నట్లు పేర్కొన్నారు.తెలంగాణ పల్లె వంటకాల ప్రత్యేక రుచిని నగరవాసులకు



అందించడమే తమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వచ్చి సంప్రదాయ రుచులను ఆస్వాదించేలా కిచెన్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానికులు, ఆహార ప్రియులు, శ్రేయోభిలాషులు హాజరై నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఎన్99 కాకతీయ కిచెన్స్ ద్వారా తెలంగాణ సంప్రదాయ వంటకాలకు మరింత ఆదరణ లభిస్తుందని, ప్రజల అభిరుచికి అనుగుణంగా నాణ్యమైన రుచికరమైన వంటకాలను అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద రెడ్డి ముద్ద గోని లక్ష్మీప్రసన్న గౌడ్, గద్దె విజయ్ నేత తదితరులు పాల్గొన్నారు అని తెలియజేశారు.

# ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టి తవ్వితే కఠిన చర్యలు తప్పవు

- ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి, తహసీల్దార్ సునీతరెడ్డి

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 26:**

ఇబ్రహీంపట్నం ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి తరలిస్తే ఎంతటి వారైనా కఠినచర్యలు తప్పవని ఇబ్రహీంపట్నం సీఐ మద్ది మహేందర్ రెడ్డిఇబ్రహీంపట్నం మండ లం తహసీల్దార్ సునీతరెడ్డి హెచ్చరించారు ప్రభుత్వ స్థలాలు రెవెన్యూ భూముల్లో అనుమతులు లే కుండా మట్టి తవ్వకాలు అక్రమ రవాణకు పాల్పడే వారిపై పోలీస్ రెవెన్యూశాఖలుసంయుక్తంగా నిఘా కొనసాగిస్తున్నాయని తెలిపారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతారాంపేట్ గ్రా మ రెవెన్యూ పరిధిలో అక్రమంగా మట్టి తవ్వి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీస్ రెవె న్యూ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు ఈసందర్భంగా అక్రమ మట్టి తవ్వకా లకు ఉపయోగిస్తున్న ఒక ఇటాచి వాహనాన్ని అధికారులు సీజ్ చేశారు అక్రమమట్టి తవ్వకాల కు పాల్పడుతున్న వ్యక్తులపై క్రైమ్ నంబర్ 588/ 2026 కింద U/S 303(2),329 (3)సెక్షన్లతో కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు ప్రభుత్వ స్థలంలో అక్రమంగా మట్టి తవ్వడంతర లించడం చట్టవిరుద్ధమని ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలుతప్పవని స్పష్టం చేశారు అక్రమతవ్వకాలు చేస్తే క్రిమినల్ కేసులు ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్ర మించి మట్టి తవ్వకాలు చేపట్టే వారిపై కేవలం వాహనాల సీజ్‌తో ఆగకుండా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు పదేపదే ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై నిబంధనల ప్రకారం మరింత కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారుఅక్రమ మట్టి తవ్వకాలు





మట్టి రవాణాకు సంబంధించి ఎలాంటి సమాచారం అందినా వెంటనే పోలీస్ రెవెన్యూ అధికారు లకు తెలియజేయాలని ప్రజలను కోరారు ప్రభుత్వఆస్తులను పరిరక్షించడంలో ప్రతిఒక్కరూసహ కరించాలని సూచించారు ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా అక్ర మతవ్వకాలు మట్టి రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి తహసీల్దార్ సునీతరెడ్డి స్పష్టం చేశారు అక్రమమట్టి తవ్వకాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘాకొన సాగిస్తూ చట్టప్ర కారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# చర్చిగాగిల్లాపూర్‌లో రూ.40.50 లక్షలతో స్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన ల



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి)ఆగస్టు 26:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ డివిజన్ పరిధిలోని చర్చిగాగిల్లాపూర్ (214)లో రూ.40.50 లక్షల నిధులతో చేపట్టనున్న స్మశాన వాటిక అభివృద్ధి పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నామని పేర్కొన్నారు. రూ.40.50 లక్షలతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనుల ద్వారా స్మశాన వాటికలో అవసరమైన మౌలిక వసతులు మెరుగుపడనున్నాయని తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొట్ల విజయ్ కుమార్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెవిటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, కావలి శశి కుమార్, ఆకుల ప్రేమ్, శ్రీకర్ రెడ్డి, మైనార్టీ నాయకులు నయీమ్, మహేందర్ యాదవ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల జోలికి వెళ్తే బంగారు భవిష్యత్తు చిత్తు : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఆగస్టు 26:**

మత్తు పదార్థాల వినియోగంలో 25 ఏళ్లలోపు దేశ యువతనే అధికంగా ఉండడం ఆందోళన కలిగించే అంశం. మత్తు పదార్థాల వినియోగంపై యువతకు అవగాహన కలిగించేందుకు కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, హోమ్ వ్యవహారాల మంత్రి త్వ శాఖ, బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న " నశా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం ప్రచార పోస్టర్‌ను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, యువకులు మత్తు




పదార్థాల వినియోగముకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ.... దేశ యువత మత్తు పదార్థాల కు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలను వినియోగించడం ద్వారా మానసిక, శారీరక సమస్యలు ఉత్పన్నమై చేజేతులా వారి బంగారు భవిష్య త్తును వారే నాశనం చేసుకున్న వాళ్లు అవుతా రని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ యోగిని బీకె. జ్యోతి బహన్ జి, ఎస్ఆర్ నగర్ ఇంచార్జ్ బీకే. మంజుల, బీకే.నరేందర్, పలువు రు బిఆర్ఎస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# వైదేహి నగర్ లో గేమింగ్ ప్రియులకు గేమింగ్ జోన్ గణ ప్రారంభోత్సవం

**రంగారెడ్డి జిల్లా, వెలుతురు ఆగస్టు 26:**

వైదేహి నగర్ లోగేమింగ్ ప్రియులను ఆకట్టుకునేలా నూతన గేమింగ్ జోన్‌ను ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిహెచ్. విశాల్, నిర్వాహకులు ఆకాష్, పోస్టల్ ఏజెంట్ సురేఖ రాణి ,తదితరులు పాల్గొని గేమింగ్ జోన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.గేమ్స్‌లో ప్లేస్టేషన్–5 గేమింగ్ సదుపాయం అందుబాటులో ఉంది. ఒక్కరికి గంటకు రూ.150, ఇద్దరికి రూ.250, ముగ్గురికి రూ.350, నలుగురికి రూ.450గా ధరలను నిర్ణయించారు. స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి గేమింగ్‌ను ఆస్వాదించేలా సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.అదేవిధంగా కార్ రేసింగ్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. కాక్‌పిట్ కార్ రేసింగ్‌కు 30 నిమిషాలకు రూ.250, గంటకు రూ.400గా ధర నిర్ణయించారు. వర్చువల్ రియాలిటీ (వీఆర్) గేమింగ్‌కు కూడా 30 నిమిషాలకు రూ.250, గంటకు రూ.400గా ధరలను నిర్ణ






యించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఆధునిక గేమింగ్ సదుపాయాలతో ఏర్పాటు చేసిన పి.ఎస్. గేమ్స్ గేమింగ్ జోన్ యువత, చిన్నారులతో పాటు గేమింగ్‌పై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ మంచి వినోద వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు ఆకాష్ తెలిపారు. ప్రారంభోత్సవానికి హాజరైన గేమింగ్ అభిమానులు నూతన గేమింగ్ జోన్‌ను అభినందించారు. అని ఈ సందర్భంగా తెలియజేశారు

# నేడు ఇందిరాపార్కు వద్ద మహాధర్నా అందరూ కదలిరండి

- ఉద్యోగ సోదర సోదరీమణులకు పిలుపురంగారెడ్డి జిల్లా ఉద్యోగుల జెఏసి చైర్మన్ ఉటు యశ్వంత్

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 26:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్ మాట్లాడుతూ ఆగస్టు27 గురువారం ఉదయం10:00 గంటలకు మన హక్కుల సాధన కోసం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రంగారెడ్డి జిల్లా మరియు హైదరాబాద్ జిల్లా ఉద్యోగులం మహాధర్నా నిర్వహిస్తున్నాం అని అన్నారు మన ప్రధాన డిమాండ్లు6 పెండింగ్ డీఏలతక్షణ విడుదల2 వ పీఆర్సీఅమలు10 వేల కోట్ల ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ సీ పీఎస్ సిపిఎస్ రద్దు పాత పెన్షన్ ఓపిఎస్ ల పునరుద్ధరణ12.5శాతం అమలు చేయాలి ఈహెచ్ఎస్ (ఎన్ ఈ ఎస్



హెచ్) వైద్య విధానాల అమలు అడుక్కుంటే హక్కులు అసాధ్యం పోరాటాలతోనే అవి సాధ్యం రంగారెడ్డి జిల్లా ఉద్యోగులు గెజిటెడ్ అధికారులు ఉపాధ్యాయులు కార్మికులుమరియు పెన్షనర్లు అందరూ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నలో తప్పక పాల్గొని జయప్రదం చేయాలనిపిలుపు నిచ్చారు.

# యాప్స్‌లో ఇలాంటి మెసేజ్‌లతో జాగ్రత్త!

ఫేస్‌బుక్, వాట్సప్, టెలిగ్రామ్, ఎక్స్... తదితర యాప్‌లు ప్రతిఒక్కరి జీవితంలో భాగమైపోయాయి. ఆ యాప్‌లే నేడు సైబర్ నేరగాళ్లకు ఆయుధంగా మారాయి. వాటి ద్వారా అమాయకులను లక్ష్యంగా చేసుకుని మెసేజ్‌లు, లింక్‌లు పంపి మోసం చేస్తున్నారు. జనాల డబ్బు దోచేస్తున్నారు. సైబర్ నేరాలపై ఏఐతో వినూత్న వీడియోలు రూపొందించిన విజయవాడ పోలీసులు.. తాజాగా యాప్‌లతో సైబర్ నేరగాళ్లు ఏ విధంగా మోసం చేస్తున్నారో వివరిస్తున్నారు



## ప్రాజెక్ట్ ల నిధుల సాధనకై మహాధర్నాను విజయవంతం చెయ్యాలి

- గుండు వెంకటనర్సు
- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి.



**మోత్కూర్, ఆగష్టు 26,వెలుతురు :**
జిల్లాలో సాగునీటి ప్రాజెక్ట్ లు పూర్తి చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ, సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 29, 30, 31, తేదీలలో భువనగిరి నుండి ఇందిరాపార్క్ వరకు పాద యాత్ర, 31 న ఇందిరా పార్కులో జరిగే మహాధర్నాలో రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపు నిచ్చారు. బుధవారం రోజున మోత్కూర్ మండలం పాలడుగు రాగిభావి గ్రామాలలో ధర్నాకు సంబందించిన గోడ పత్రికలను రైతుల, కూలీలతో తో కలసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... కరువు ప్రాతంగా ఉన్న ఆత్మకూర్(యం) మోత్కూర్, అడ్డగూడూర్ మండలాలకు సాగునీరు అందించే భూనాదిగాని కాల్వ ప్రారంభించి దశబ్దాలు గడుస్తున్నా పాలకులు మారుతున్నారే తప్ప, కాల్వ పూర్తిచేసి సాగునీరు అందించడంలో పాలకులు విఫలమౌతున్నారని అన్నారు. కాల్వ పనులు పూర్తి చెయ్యాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అడ్డగూడూర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు బైకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముట్టడి లాంటి అనేక పోరాటాలు నిర్వహించిన ఫలితంగా నిధులు విడుదల చేస్తునట్లు ప్రకటించారని కాని, అవి ప్రకటనలకే పరిమితం అయ్యాయని, నిధులను విడుదల చేసి కాల్వ పనులను పూర్తిచేసి సాగునీరు అందించడంలో పాలకులు విఫలం మయ్యారని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్ట్ లు, కాల్వల పట్ల పాలకుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి నుండి హైద్రాబాద్ ఇందిరాపార్క్ వరకు మూడు రోజుల పాటు పాదయాత్ర నిర్వహించి 31 న ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాకు రైతులు, అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, ఎన్నం వెంకట్ రెడ్డి, దడిపల్లి సైదులు, వడ్డేపల్లి లక్ష్మణ్, రైతులు మర్రిపల్లి యాదయ్య, బోడిగే యాదయ్య, మిడిదొడ్డి మల్లయ్య, పాల్గొన్నారు.

## తాడూరి నాగమ్మ మృతి పార్టీకి తీరని లోటు
## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్

**నూతనకల్ ఆగస్టు 26(వెలుతురు):**
తాళ్ల సింగారం బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాడూరి సైదులు అమ్మ తాడూరి నాగమ్మ అకాల మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్ అన్నారు.ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. బిఆర్ఎస్ మండల నాయకులు ఆమె కుమారుడు తాడూరి సైదులు , కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న గౌడ్, మాజీ సర్పంచ్ చుడి లింగారెడ్డి రేసు వెంకటేశ్వర్లు బత్తుల విద్యాసాగర్, జటంగి శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్రాంత ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో మహాధర్నా

**మోత్కూర్, ఆగష్టు26 (వెలుతురు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గురువారం నాడు నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చెయ్యాలని TAPRPA కార్యవర్గం సభ్యులు యామగాని బుగ్గయ్య, D.సోమేశ్వర్ లు బుధవారం నాడు పత్రికా సమావేశంలో తెలిపారు.విశ్రాంత ఉద్యోగులకు రావలిసిన PRC , ఆరు D.A లు, హెల్త్ , మెడికల్ రి ఇంబర్స్ మెంట్ బకాయిలు ప్రభుత్వం ఇవ్వకుండా మోసం చేస్తుందని,అన్ని విభాగాల విశ్రాంత ఉద్యోగులు జే .ఏ.సీ.లో భాగస్వా మ్యంగా ఉంటూ, ప్రభుత్వంతో పోరాడాలని , హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశములో జిల్లా సహాధ్యక్షురాలు D. శకుంతల,, కోశాధికారి యామగా ని బుగ్గయ్య , జిల్లా కమిటీ సభ్యులు ,R.సోమయ్య ,రాములు,మీనాక్షి , మారమ్మ పాల్గొన్నారు.



## మతోన్మాది సాదిక్ ను ఎన్కౌంటర్ చేయాలి

- జల్లెల గోవర్ధన్ యాదవ్ రాష్ట్రీయ శ్రీరాంసేన
- పచ్చని కుటుంబాన్ని సమాధి చేసిన లవ్ జిహాద్.

**నల్లగొండ వెలుతురు ఆగస్టు 26:**
ఉగ్రవాదులతో నేరుగా సంబంధాలు ఉండటంతోనే అత్యంత ప్రమాదకర కెమికల్స్ ఉపయోగించి జగదీశ్వర్ రెడ్డి హత్యమతం మారకపోతే ఉన్న ఒక్కగానొక్క కొడుకు రియోను ఉగ్రవాదులకు అమ్మేస్తానని బ్లాక్మెయిల్. నవ దంపతుల మధ్య చొరబడి అత్యంత ప్రమాదకర విషపదార్థాలతో భర్త హత్య? సౌజన్య, నూకరాజు దంపతులను మతం మారమని తీవ్ర ఒత్తిడి. క్షణం క్షణం నరకమే అనుభవించిన ఆ కుటుంబం బాధ వర్ణనాతీతం. ఊపిరి తీసుకోవడానికి సైతం వణికిపోయిన సౌజన్య కుటుంబం. పరువుకు భయపడి బయట చెప్పుకోలేక కుమిలి కుమిలి నరకమనుభవించిన హిందూ కుటుంబం. సౌజన్య రాసిన తన మరణ పత్రమే సాజిద్ చర్యలన్నింటికీ సాక్ష్యంఅత్యంత ప్రమాదకరమైన విష పదార్థాలు, కెమికల్స్ ఎక్కడి నుంచి లభించాయో ఆచూకీ బయట పెట్టాలి. ఆస్తులు.. భూములు.. నగలు.. ప్లాట్లు ప్రతినెలా వచ్చే జీతం డబ్బులు కూడా లాక్కోవడం అత్యంత హేయం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశాన్ని ఉలిక్కి పడేలా చేస్తున్న కాకినాడ ఘటన అత్యంత దారుణమని రాష్ట్రీయ శ్రీరాంసేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్ జల్లెల, తీవ్ర విచారణ వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యుడైన సాదిక్ ఖాన్ ను వెంటనే ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. గుట్టుగా పరువుతో బతుకుతున్న నూకరాజు కుటుంబాన్ని సమాధి చేసిన సాజిద్ బతకడానికి వీల్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెళ్లయి పిల్లలున్న కాపురంలో చొరబడి లవ్ జిహాద్ పేరుతో సౌజన్యను వెంటాడి, వేటాడి అత్యంత కిరాతకంగా హింసించడం హేయం అన్నారు. సౌజన్య భర్త జగదీశ్వర్ రెడ్డి తమ ప్రేమకు అడ్డుగా వస్తున్నాడని తెలిసి అత్యంత ప్రమాదకరమైన టెర్రరిస్టులు ఉపయోగించే విష పదార్థాలు, కెమికల్స్ కలిపి విష ప్రయోగం చేసి జగదీశ్వర్ రెడ్డిని హత్య చేసిన సాదిక్ నరరూప రాక్షసుడు అని గోవర్ధన్ యాదవ్ జల్లెల, ఆగ్రహం వ్యక్తం చేశారు. జగదీశ్వర్ రెడ్డి హత్య అనంతరం సౌజన్యను ముస్లిం మతంలోకి మారాలని, కుటుంబమంతా ఖురాన్ చదవాలని ఆంక్షలు పెట్టడం.. చిత్రహింసలు పెట్టి దాడులు చేయడం క్షమించరాని నేరం అన్నారు. ఒకవేళ మతం మారలేదంటే ఉన్న ఒక్కగానొక్క కొడుకు రియోను ఉగ్రవాదులకు అమ్మేస్తా అని హెచ్చరించి, బ్లాక్ మెయిల్ చేయడం అత్యంత అమానవీయం అని వాపోయారు. పచ్చని కుటుంబంలోకి చొరబడి లవ్ జిహాద్ పేరుతో భార్యాభర్తలను విడదీసి, భర్తను హత్య చేసి వాళ్ళ ఆస్తులు.. నగలు.. ప్లాట్లు.. భూములు..బంగ్లాలు అన్నింటిని ఒక్కొక్కటి చేజిక్కించుకొని నెల జీతం కూడా వారికి అందకుండా చేసిన మతోన్మాది సాదిక్ పై ఎటువంటి మమకారం లేకుండా క్షణకాలంలో ఎన్కౌంటర్ చేయాలని గోవర్ధన్ డిమాండ్ చేశారు. చావడానికి కూడా వణికి పోయే రీతిలో దారుణమైన భయ భ్రాంతులను సృష్టించి , బయటకు చెప్పుకోలేని రీతిలో చెప్పుకుంటే పరువు పోతుంది.. చెప్పుకోకుంటే ప్రాణం పోతుంది అనే రీతిలో ఆ లవ్ జిహాద్ కుట్ర నూకరాజు కుటుంబానికి యమపాశమైందన్నారు. లవ్ జిహాద్ అనేది హిందువులను టార్గెట్ చేసి బలవంతంగా ప్రేమించడం.. వంచించడం.. ఆస్తులు లాక్కోవడం.. మతం మార్చడం.. అడ్డువచ్చిన భర్తలను, మగవారిని హత్యలు చేయడం.. అన్నీ కూడా ఈ ఘటనలో సాక్షాలుగా నిలుస్తున్నాయని గోవర్ధన్ వివరించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన కెమికల్ విష పదార్థం సాదిక్ కు ఎక్కడి నుంచి వచ్చింది..? అని ప్రశ్నించారు. సౌజన్య కుమారుడిని ఉగ్రవాదులకు అమ్మేస్తా అని హెచ్చరిక చేయడం ఉగ్రవాదులతో అతడికి ఉన్న బహిరంగ సంబంధం రుజువు చేస్తోందని తెలిపారు. కాబట్టి అతడి వెనుక ఉన్న లవ్ జిహాద్ పేరుతో మతమార్పిడి, హిందూ వ్యతిరేక కార్యకలాపాల ముఠాను లాగాలి అని జల్లెల గోవర్ధన్ యాదవ్ డిమాండ్ చేశారు. ఒకటి కాదు



రెండు కాదు పరిచయమైనన్ని రోజులు నిరంతరం నరరూప రాక్షసుడులా నరకం అనుభవింపజేసిన సాదిక్ హిందువుల మరణమే తనకు ఆనందం అన్న రీతిలో వ్యవహారం చేయడం అత్యంత దారుణం అని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో లవ్ జిహాద్ పేరుతో ప్రతిరోజు అనేకమంది హిందూ మహిళలపై మానభంగాలు మర్డర్లు జరుగుతున్నాయి. లవ్ జిహాద్ పై ప్రత్యేకమైన చట్టాలు తీసుకొచ్చి ఈ దేశంలో హిందూ యువతులను మహిళలను, కాపాడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని రాష్ట్రీయ శ్రీరాంసేన డిమాండ్ చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడకుండా జరిగిన ప్రతి అక్షరం పూసగుచ్చినట్టు రాసిన సౌజన్య మరణ పత్రమే సాక్షాధారం. కాబట్టి ఇలాంటి ఘటనలు మరొకటి జరగకుండా సమాజం జాగ్రత్తమయ్యే రీతిలో సాదిక్ ను ఎన్కౌంటర్ చేయాలని జల్లెల గోవర్ధన్ యాదవ్ డిమాండ్ చేశారు.

## ఈ గ్రామాలకు విద్యుత్ సరఫరాలలో అంతరాయం

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 26:**
విద్యుత్ సరఫరాలో అంతరాయం.27/08/2026 గురువారం రోజున రామన్నపేట 132 కె.వి సబ్ స్టేషన్ పరిధి లో 33 కె.వి లైన్ వర్క్ చేస్తున్న కారణంగా రామన్నపేట, యల్లంకి, తుమ్మలగూడం లక్కాపురం సబ్ స్టేషన్ పరిధిలో గల అగ్రికల్చర్ (వ్యవసాయ) 11 కెవీ ఫీడర్స్ కి 12.00 నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటున్నదని కావున

ఈ రోజు రాత్రి 12 గంటల నుండి గురువారం మధ్యహన్నాం 12 గంటల వరకు వ్యవసాయ మోటర్లుకు సప్లై ఉంటుంది. కావున వినియోగదారుల సహకరించగలరని విద్యుత్ శాఖ ఏఈ యం.కోటేశ్వరరావు ఒక తెలిపారు .

## ఎంపీ మునుగోడుకు వచ్చి అభివృద్ధిపై సమాధానం చెప్పాలి

**మునుగోడు,ఆగస్ట్ 26 (వెలుతురు):**
భువనగిరి ఎంపీ చామల కిరణ్కుమార్రెడ్డి మునుగోడు నియోజక వర్గంలో పర్యటించి, ఇక్కడి అభివృద్ధి పనులపై ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని బీజేపీ మునుగోడు మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఓట్లతో గెలిచిన ఎంపీ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందన్నారు. మునుగోడు నియోజకవర్గంలో సాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సమస్యలు ఏళ్లుగా కొనసాగుతున్నాయని జానయ్య పేర్కొన్నారు. చర్లగూడెం, డిండి ప్రాజెక్టుల ద్వారా మునుగోడు రైతులకు సాగునీరు అందించే విషయంలో ఇప్పటివరకు సాధించిన పురోగతిని ఎంపీ ప్రజలకు వివరించాలని కోరారు. రైతుల సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



ఎప్పుడు లభిస్తుందో స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, 30 పడకల ఆసుపత్రి అందుబాటులో లేక ప్రజలు వైద్యం కోసం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వస్తోందని అన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ఎంపీ తన వంతు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా మునుగోడును కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుందని జానయ్య ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీపై రాజకీయ విమర్శలు చేయడం కంటే ముందుగా మునుగోడు అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం, ఎంపీ చేసిన కృషిని ప్రజలకు వివరించాలని సూచించారు. ఎంపీ మునుగోడు మండల కేంద్రానికి వచ్చినప్పుడు నియోజకవర్గ సమస్యలపై ప్రజల తరఫున ప్రశ్నిస్తామని జానయ్య స్పష్టం చేశారు.

## రత్తిపల్లికి ఆర్టీసీ బస్సు నడపాలి

**మునుగోడు,ఆగస్టు 26 (వెలుతురు):**
రవాణా సౌకర్యం లేక రత్తిపల్లి గ్రామ ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ జిట్టగోని సైదమ్మ సైదులు కోరారు. ఈ మేరకు నల్లగొండ ఆర్టీసీ డీఎం వెంకటరమణను కలిసి వినతిపత్రం సమర్పించారు. రత్తిపల్లి గ్రామానికి గతంలో అందుబాటులో ఉన్న బస్సు సర్వీసు నిలిచిపోవడంతో ప్రజలు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి వస్తోందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు, గ్రామస్తులు మండల కేంద్రంతోపాటు నల్లగొండ జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.



గ్రామానికి బస్సు సర్వీసు పునరుద్ధరిస్తే రత్తిపల్లితో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అవసరమైతే అదనపు సర్వీసును ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని బస్సు సర్వీసును త్వరితగతిన పునరుద్ధరించాలని డీఎంను విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో జిట్టగోని మల్లేష్, రాసమల్ల వెంకన్న, పున్నం నరసింహ పాల్గొన్నారు.

## రామన్నపేటలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య సేఫ్టీ మోకుల శిక్షణ కార్యక్రమం

**. రామన్నపేట వెలుతురు ఆగస్టు 26:**
పట్టణంలో కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య సేఫ్టీ మోకులు శిక్షణ కార్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులకు సేఫ్టీ మోకులను ఉపయోగించే విధానం, వృత్తిలో ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమం (ట్రైనింగ్) నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కల్లుగీత కార్మికులు తాటి చెట్లు ఎక్కే సమయంలో భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.కాటమయ్య సేఫ్టీ మోకులు కార్మికులకు వృత్తిపరమైన ప్రమాదాలను తగ్గించడంలో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టి, సేఫ్టీ పరికరాలను ప్రతి కార్మికుడికి అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ బాలాజీ నాయక్, ఎస్సై శంకర్, శివకృష్ణ కానిస్టేబుల్ కృష్ణ బీసీ కార్పొరేషన్



జూనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ వెంకన్న యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి భావనలపల్లి బాలరాజు రామన్నపేట మండల అధ్యక్షుడు కునూరు మల్లేశం, కాసాని సత్తయ్య, సైదులు, పొడిచేటి వీరయ్య, తండు శివశంకర్ సొసైటీ అధ్యక్షులు బైరు శంకరయ్య, ఎర్ర వెంకటేశం, అంతటి దశరథ, గుండాల యాదయ్య, జహంగీర్, మల్లేశం, అశోక్, గోపగోని ధర్మరాజు కార్మికులు, సంబంధిత అధికారులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## పల్లపు భారతమ్మ దశ దిన కర్మలో పాల్గొన్న సర్పంచ్ గర్దాస్ విక్రమ్



**రామన్నపేట వెలుతురు ఆగస్టు 26:**
గ్రామం ఇంద్రపాలనగరం ఇటీవలే అకాల మరణం చెందిన పల్లపు అశోక్ మాతృమూర్తి పల్లపు భారతమ్మ దశదిన కర్మ లో పాల్గొని వారికి నివాళులు అర్పించిన తెలంగాణా రాష్ట్ర సర్పంచుల ఫోరం జేఏసీ రాష్ట్ర కార్యదర్శి గర్ధాస్ విక్రమ్ వార్డ్ సభ్యులు వడ్లకొండ లక్ష్మి మల్లేశం, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బోదాస్ లక్ష్మి నారాయణ,చేనేత సహకారసంఘము చైర్మన్ రవ్వ నర్సింహా, రాస వెంకటేష్, నక్క వెంకటేష్,పాల సంఘము చైర్మన్ కంబాలపల్లి శ్రీశైలం,మాజీ వార్డ్ సభ్యులు ఈర్లపల్లి రమేష్, నిమ్మగడ్డ పద్మారావ్, పగుడాల నరేందర్,

చిన్నపాక సురేష్, కాటేపల్లి మహేష్, మేకల నరేందర్,పల్లపు లింగస్వామి,మర్రి శంకర్,పల్లపు శ్రీను,నాగు రాంప్రసాద్,మాధం నగేష్,వెలిమినేటి నరేష్, బోనగిరి మధు, బోనగిరి మహేష్,వడ్లకొండ కిరణ్,గర్ధాస్ సాయి,వడ్లకొండ చింటూ,పల్లపు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ఇంటింటికి మొక్కల పంపిణీ

**మోత్కూర్, ఆగష్టు 26,వెలుతురు :**
వన మహోత్సవంలో భాగంగా మోత్కూర్ మున్సిపాలిటీ 12వ వార్డు సాయినగర్లో బుధవారం ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌన్సిలర్ మెంట రమణ నగేష్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి మొక్కలను అందజేశారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కౌన్సిలర్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షాకిరుద్దీన్, అన్నెపు యాకు, కాలనీవాసులు వీరమల్లు శ్రీను, మచ్చగిరి, అన్నెపు రాములు, మరాఠి ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా

- మిలాద్ ర్యాలీ.. 150 మందికి పైగా రక్తదానం...
- ఎనిమిది జంటలకు సామూహిక వివాహాలు...

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 26:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకుని ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లిం సమాజం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించింది. మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో మిలాద్ ర్యాలీతో పాటు రక్తదాన శిబిరం, సామూహిక వివాహాలు, అన్నదానం వంటి పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.





**భక్తిశ్రద్ధలతో మిలాద్ ర్యాలీ:**

ఈద్గా మైదానం నుంచి అహ్లె సున్నత్ వల్ జమాత్ అధ్యక్షుడు సయ్యద్ షా అఫ్సర్ పాషా ఖాద్రీ మిలాద్ ర్యాలీని ప్రారంభించారు. సయ్యద్ షా ముజీబుద్దీన్ ఖాద్రీ పర్యవేక్షణలో ర్యాలీ కొనసాగింది. పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగిన ర్యాలీలో పెద్ద సంఖ్యలో ముస్లిం సమాజానికి చెందిన ప్రజలు, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దురూద్, సలాం, నాత్‌లు పఠిస్తూ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశాలను స్మరించుకున్నారు. ర్యాలీ సందర్భంగా పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీ పి. చైతన్య, డీఎస్పీ సైదా ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ర్యాలీ ప్రశాంతంగా ముగియడంతో నిర్వాహకులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. శాంతియుతంగా నిర్వహించిన మిలాద్ ర్యాలీ పట్టణంలో మత సామరస్యం, శాంతి, సోదరభావానికి ప్రతీకగా నిలిచింది.



**150 మందికి పైగా రక్తదానం:**

ఈద్ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఈద్గా మైదానంలో ఖాజా పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో యువతతో పాటు పలువురు స్వచ్ఛందంగా పాల్గొని 150 మందికి పైగా రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. డీఎస్పీ సైదా, సీఐ ఆర్. రవి, ఎస్ఐ లవ కుమార్, చిరాగ్‌పల్లి ఎస్ఐ వినయ్ కుమార్, ఝరాసంగం ఎస్ఐ క్రాంతి పటేల్, హద్నూర్ ఎస్ఐ డి. సుజీత్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన ప్రతి దాతకు నిర్వాహకులు సర్టిఫికెట్లను అందజేశారు. శిబిరాన్ని విజయవంతం చేసిన రక్తదాతలు, నిర్వాహకులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



**ఎనిమిది జంటలకు సామూహిక వివాహాలు:**

అనంతరం మిలాద్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈద్గా మైదానంలో సామూహిక వివాహ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందులతో వివా హాలు చేసుకోలేని కుటుంబాలకు అండగా నిలిచే ఉద్దే శంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకు లు తెలిపారు. సామూహిక వివాహాల్లో ఎనిమిది జంటలు వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. నూతన దంపతుల కు మిలాద్ కమిటీ తరపున పెళ్లి సామాగ్రిని బహూకరించారు.

**కార్యక్రమానికి హాజరైన ప్రజలకు అన్నదానం:**



సామూహిక వివాహాల అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు అన్నదానంలో పాల్గొన్నారు. మతపరమైన వేడుకలను సేవా కార్యక్రమాలతో మేళవించి నిర్వహించడం ద్వారా మానవతా విలువలు, పరస్పర సహకారం, సోదరభావం చాటిచెప్పామని నిర్వాహకులు పేర్కొ న్నారు. ఈద్ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ, రక్తదానం, సామూహిక వివాహాలు, అన్నదానం కార్యక్రమాలు విజయవంతం కావడంతో మిలాద్ కమిటీ సభ్యులు, ముస్లిం సమాజం హర్షం వ్యక్తం చేశారు.

## జహీరాబాద్‌లో పేద రోగులకు జేఐహెచ్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 26:** ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదిన వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జమాతే ఇస్లామీ హింద్ (JIH) జహీరాబాద్ దక్షిణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో పేద రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జేఐహెచ్ సంగారెడ్డి పశ్చిమ అధ్యక్షుడు మహమ్మద్ నజీముద్దీన్ ఘోరీ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జేఐహెచ్ జహీరాబా ద్ దక్షిణ అధ్యక్షుడు సయ్యద్ అబ్దుల్ రవూఫ్, ఉపాధ్యక్షుడు ఖాజా నిజాముద్దీన్, మూసానగర్ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ ఇర్షాద్, మహిళా కార్యదర్శి మిన్హాజ్ నజీమా, ఎస్ఐఓ జహీరాబాద్ సభ్యులు పాల్గొన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేద రోగులను పరామర్శించి, వారికి పండ్లు అందజేశారు.

ప్రవక్త మహమ్మద్ బోధించిన సేవాభావం, పేదల పట్ల ప్రేమ, మానవతా విలువలను ఆచరణలో చూపించడమే కార్యక్రమం ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

## కన్నుల పండువగా తాపాల లక్ష్మీనరసింహస్వామి తిరుకల్యాణ మహోత్సవం..

**తిమ్మాపూర్ వెలుతురు ఆగస్టు 26:** తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ పరిధిలోని స్వయంభు శ్రీ శ్రీ శ్రీ తాపాల లక్ష్మీనరసింహస్వామి 22వ అధ్యయన బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవ వేడుకలను పురస్కరించుకుని బుధవారం రోజున స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ తిరునగరి విష్ణువర్ధన స్వామి, వేద పండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి నేతృత్వంలో స్వయంభు శ్రీ శ్రీ శ్రీ తాపాల లక్ష్మీనరసింహస్వామి తిరుకల్యాణ మహోత్సవం అత్యంత శాస్త్రోక్తంగా జరిగింది. ఈ దివ్య కల్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి, కరీంనగర్ జిల్లా నలుమూల నుండి అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణతో



పాటు, సామూహిక అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.బ్రహ్మోత్సవాల కోసం ఆలయాన్ని విద్యుత్ కాంతులతో, పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా ఆలయ కమిటీ అధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ భారీ ఏర్పాట్లు చేశారు.

## వచ్చే పదిహేను రోజులు BLA లు అప్రమత్తంగా ఉండాలి

- జగ్గారెడ్డి, నిర్మల ఆధ్వర్యం లో సంగారెడ్డి నియోజకవర్గ BLA లు,కార్యకర్తలు,ముఖ్య నాయకుల కు సర్ ప్రక్రియ పై శిక్షణా తరగతులు
- శిక్షణ కార్యక్రమం లో అవగాహన కల్పించిన వెన్నెల గద్దర్, ప్రీతం,దయాకర్, చైతన్య లు
- సర్ రెండో దశ పై నేడు జరుగుతున్న గ్రామ సభలకు BLA లు హాజరుకావాలని దిశా నిర్దేశం
- ఆబ్సెంట్, షిఫ్టింగ్,డెత్, డూప్లికేట్ (ASDD) ఓటరు జాబితా ను పున: పరిశీలించాలి
- అనామలిస్ ఓట్ల పై ప్రత్యేకంగా దృష్టి పెట్టండి
- సంగారెడ్డి నియోజకవర్గం లో 64 వేల ఓట్ల పై స్పష్టత వచ్చే దాక శ్రమించండి
- ఇప్పటికీ ఎన్యుమరేషన్ ఫార్మ్ అందని వారికి తప్పనిసరిగా ఫార్మ్6 అందజేయాలి
- డెత్, ఆబ్సెంట్ లుగా నమోదైన ఓటర్ల ఇంటికి స్వయంగా వెళ్లి పరిశీలించండి







- ఇదే చివరి అవకాశం..ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
- BLA లకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు కీలక సూచనలు

**సంగారెడ్డి వెలుతురు ఆగస్టు 26:** ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా వచ్చే పదిహేను రోజులు బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) అప్రమత్తంగా పనిచేయాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి సూచించారు. వారి ఆధ్వర్యంలో సంగారెడ్డి నియోజకవర్గంలోని బీఎల్ఏలు, పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులకు ఎస్ఐఆర్ ప్రక్రియపై సంగారెడ్డి పట్టణంలోని క్లాసిక్ గార్డెన్లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెన్నెల గద్దర్, ప్రీతం, దయాకర్, చైతన్యలు ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై బీఎల్ఏలకు అవగాహన కల్పించారు. రెండో దశ ఎస్ఐఆర్‌లో భాగంగా నేడు నిర్వహిస్తున్న గ్రామ సభలకు బీఎల్ఏలు తప్పనిసరిగా హాజరై, ఓటర్లకు సంబంధించిన వివరాలను పరిశీలించాలని దిశానిర్దేశం చేశారు.ఓటర్ల 0జాబితాలోని ఆబ్సెంట్, షిఫ్టింగ్, డెత్, డూప్లికేట్ (ASDD) ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించి పునఃపరిశీలన చేయాలని సూచించారు. అదేవిధంగా అనామలిస్ ఓట్లను గుర్తించి వాటిపై పూర్తి స్థాయిలో పరిశీలన జరపాలని పేర్కొన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో సుమారు 64 వేల ఓట్లపై స్పష్టత వచ్చే వరకు బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో శ్రమించాలని సూచించారు.ఇప్పటికీ ఎన్యుమరేషన్ ఫారాలు అందని అర్హులైన ఓటర్లకు తప్పనిసరిగా ఫారం-6 అందజేసి, వారి ఓటు హక్కును పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డెత్ లేదా ఆబ్సెంట్‌గా నమోదైన ఓటర్ల ఇళ్లకు బీఎల్ఏలు స్వయంగా వెళ్లి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఇదే కీలకమైన, చివరి అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకుని ప్రతి ఓటు వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని నాయకులు బీఎల్ఏలకు సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఎల్ఏలకు పూర్తి సహకారం అందించి ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట: సర్పంచ్ రాజ్ కుమార్

- రూ.10 లక్షల నరేగా నిధులతో స్త్రీ శక్తి భవనం పనులకు భూమిపూజ....

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**

మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని మనియర్‌పల్లి గ్రామ సర్పంచ్ బ్యాగారి రాజ్‌కుమార్ అన్నారు. సంక్షేమ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేస్తూ వారి పేరుతో పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం మనియర్‌పల్లి గ్రామంలో రూ.10 లక్షల నరేగా నిధులతో నిర్మించనున్న స్త్రీ శక్తి భవనం నిర్మాణ పనులకు సర్పంచ్ టెంకాయ కొట్టి భూమిపూజ చేశారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఐకేపి సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రవక్త జన్మదిన వేడుకల్లో మానవతా సేవలు

- 24 యూనిట్ల రక్తదానం.. ఘనంగా అన్నదానం....
- కులమతాలకు అతీతంగా పాల్గొన్న హౌసింగ్ బోర్డు, షాహీన్ నగర్ కాలనీవాసులు....



**జహీరాబాద్ వెలుతురు, ఆగస్టు 26:** ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదిన వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డు, షాహీన్ నగర్ కాలనీ యువకులు మానవతా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు.ఈ సందర్భంగా కాలనీకి చెందిన 24 మంది యువకులు స్వచ్ఛందంగా 24 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. రక్తదానం చేసిన యువకులను నిర్వాహకులు అభినందించి, వారికి సర్టిఫికెట్లను అందజేశారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు తమవంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని యువకులు తెలిపారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కుల మతాలకు అతీతంగా హౌసింగ్ బోర్డు, షాహీన్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రవక్త మహమ్మద్ బోధించిన సేవాభావం, పేదల పట్ల ప్రేమ, మానవతా విలువలను ఆచరణలో చూపించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. సమాజంలో మతసామరస్యం, సోదరభావం, సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ యువకులు, మహిళలు, పెద్దలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మహీంద్రా ట్రాక్టర్స్ కార్మికుడి కుటుంబానికి రూ.7.50 లక్షల పరిహారం

- ఉద్యోగం కల్పించేందుకు యాజమాన్యం అంగీకారం...
- సీఐటీయూ ఆందోళన సఫలం..

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 26:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లోని మహీంద్రా ట్రాక్టర్స్ ప్లాంట్‌లో పనిచేస్తున్న రాజేష్ అనే కార్మికుడు గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం యాజమాన్యంతో చర్చలు, ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు , కాలనీ పెద్దలు యాజమాన్య ప్రతినిధులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం జరిగిన చర్చల్లో మృతుడి కుటుంబానికి రూ.7.50 లక్షల నష్టపరిహారం చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించేందుకు యాజమాన్యం అంగీకరించింది. దీంతో సీఐటీయూ నాయకులు ఆందోళన విరమించారు.ఈ సందర్భంగా సీఐటీయూ ఫిక్స్‌డ్ టర్మ్ అండ్ నాన్ రెగ్యులర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్. మహిపాల్ మాట్లాడుతూ.. WLIP, యశస్విని తదితర పేర్లతో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు ESI, PF వంటి చట్టపరమైన సౌకర్యాలు అందడం లేదని ఆరోపించారు. కార్మికులకు, వారి కుటుంబాలకు భద్రత కల్పించేందుకు తక్షణమే చట్టపరమైన సౌకర్యాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. FTE, నాన్ రెగ్యులర్ ఉద్యోగ విధానాలను రద్దు చేయాలని కోరారు.కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ అశోక్ శేరి, మహీంద్రా ట్రాక్టర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్, నాయకులు అనిల్, శ్రీశైలం మాజీ కౌన్సిలర్ నామ రవి కిరణ్ పాల్గొన్నారు.



# ఘనంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



- **నగరవ్యాప్తంగా కేక్ కటింగ్‌లు, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు**
- **ప్రజల ఆశీస్సులతో కరీంనగర్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్న మేయర్**

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 26:**
కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారి జన్మదిన వేడుకలు బుధవారం నగరవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో మేయర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు భారీ కేక్‌ను కట్ చేశారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. అనంతరం శివభక్త హనుమాన్ దేవాలయం, కోదండ రామాలయం, మహాశక్తి దేవాలయం లో మేయర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, కరీంనగర్ నగరం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని దేవుడిని, అమ్మవారిని ప్రార్థించారు. మహాశక్తి దేవాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారు మేయర్ కొలగాని శ్రీనివాస్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ గారి జన్మది నోత్సవం సందర్భంగా తీగలగుట్టపల్లి లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, వెంకటాద్రి హాస్పిటల్ వారిచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందు బాటులో ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.







### వివేకానంద చౌరస్తాలో ఘనంగా వేడుకలు

తదుపరి బీజేపీ పశ్చిమ జోన్ ఆధ్వ ర్యంలో వివేకానంద చౌరస్తా వద్ద అభిమానులు, కార్యకర్తలు ఏర్పాటు చేసి న జన్మదిన వేడుకల్లో మేయర్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు, కార్యక ర్తలు, స్థానికులు మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

### తెలంగాణ చౌక్‌లో 39 కిలోల భారీ కేక్

నగర పాలక సంస్థ కార్పొరేటర్ల ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 39 కిలోల భారీ కేక్‌ను మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు కట్ చేశారు. పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

### సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు

మేయర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని పలు ప్రాంతాల్లో అభిమానులు, పార్టీ కార్యకర్తలు సేవా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఇందులో భాగంగా బస్టాండ్ చౌరస్తా వద్ద దేవరకొండ అజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మేయర్ పాల్గొని ప్రజలకు స్వయంగా అన్నప్రసాదం అందించారు.అలాగే కార్పొరేటర్లు ఏపీపీ చంద్ర, తోట అనిల్ గారి ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీలోని వీరబ్రహ్మేంద్ర వృద్ధుల ఆశ్రమంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు.నగరపాలక సంస్థ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో అనంతరం చింతకుంట శాంతినగర్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, బీజేపీ నాయకులు, యువకులు, కార్యకర్తలు, అభిమానులు మేయర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### ప్రజల ప్రేమాభిమానాలు మరింత బాధ్యతను పెంచాయి

ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, తన జన్మదినం సందర్భంగా నగర వ్యాప్తంగా నిర్వహించిన వేడుకలు, సేవా కార్యక్రమాలు తనకు ఎంతో ఆనందాన్ని కలిగించాయని తెలిపారు."నాపై ప్రేమాభిమానాలు చూపుతూ ఆశీర్వ దించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారికి, నగర ప్రజలకు, పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రజలు చూపుతున్న ఆదరణ నాకు మరింత బాధ్యతను పెంచుతోంది. వారి ఆశీస్సులతో కరీంనగర్ నగర సమగ్ర అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేస్తాను" అని మేయర్ పేర్కొన్నారు.నగరంలో మెరుగైన మౌలిక వసతుల కల్పన, పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజలకు అవ సరమైన ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.మేయర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరవ్యాప్తంగా నిర్వహించిన కేక్ కటింగ్‌లు, ప్రత్యేక పూజలు, ఉచిత వైద్య శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు తదితర సేవా కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పలువురు బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు, నగర ప్రజలు మేయర్ కొలగాని శ్రీనివాస్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.







## హిమాయత్ నగర్ డివిజన్‌లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్ (BLA) శిక్షణా కార్యక్రమం



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**
ఎస్ఐఆర్ (SIR) ఫేస్–2 కార్యక్రమంలో భాగంగా హిమాయత్ నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్లకు (BLA) ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్‌కు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.రాబోయే ఎస్ఐఆర్ ఫేస్–2 కార్యక్రమంలో బూత్ లెవెల్ ఏజెంట్లు అనుసరించాల్సిన విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ట్రైనర్లు స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు.ఎవరైతే ఎస్ఐఆర్ ప్రాసెస్‌లో నోటీసులు అందుకున్నారో, వారు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ శిక్షణా శిబిరంలో వివరంగా వివరించారు. హిమాయత్ నగర్ డివిజన్ నుండి మొత్తం 42 మంది బిఎల్ఏలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, ఖైరతాబాద్ ఎస్ఐఆర్ ఇంచార్జ్ బసవరాజ్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ట్రేనర్ రణ్‌ధీర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి దిశానిర్దేశం చేశారు.వీరితో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు నయీమ్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అఖిల్ అహ్మద్, ప్రభాకర్, జాకీ, ప్రియా రాజ్, పూర్ణ చందర్, గణేష్, జ్ఞానేశ్వర్, మహేష్, మన్మోహన్, అశ్విన్, శ్రీనాథ్, అభిషేక్, సర్ఫరాజ్, సూరజ్, నందకిషోర్, ఉపేంద్ర, జోసఫ్, రమేష్, సాయి, సంతోష్, బిన్దియా, జైస్వాల్, జగదీష్, రాజేందర్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.


## ఉద్యోగుల మహా పోరాటం: 27న ఇందిరా పార్క్ వద్ద TGEJAC భారీ ధర్నా

**బషీర్బాగ్ వెలుతురు 26 ఆగస్టు :**
తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (TGEJAC) ఆధ్వర్యంలో ★27-08-2026 న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇందిరా పార్క హైదరాబాద్ వద్ద మహా ధర్నా, అలాగే 33 జిల్లాల IDOC ల ముందు నిర్వహించనున్నట్లు TGEJAC చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు.ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. ప్రధాన డిమాండ్లు 2వ వేతన సవరణ సంఘం (2nd PRC) నివేదికను వెంటనే అమలు చేయాలి. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలి. ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన సుమారు రూ.10,000 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (CPS)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (OPS)ను పునరుద్ధరించాలి. NEHS (New Employees Health Scheme) ను ఉద్యోగులకు పూర్తి స్థాయిలో, సమర్థవంతంగా అమలు చేసి, అవసరమైన మార్గదర్శకాలు మరియు సౌకర్యాలను కల్పిం చాలి. ఉద్యోగుల సమస్యల పరిష్కా రంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, ఈ దీర్ఘకాలిక డిమాండ్లపై తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని TGEJAC నాయకులు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, గెజిటెడ్ అధికారు లు, ఉపాధ్యా య, కార్మికులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సూర్యాపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**
సూర్యాపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కోదాడ మండలం ద్వారకుంట దగ్గర కంటైనర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ సీఎస్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు..



# మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు డీసీసీ అధ్యక్షురాలి అండ

- "ఆపదలో ఉన్న కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది"
- డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్
- భాదిత కుటుంబాలకు 2 క్వింటాల బియ్యం, రూ.,4000/- తక్షణ సహాయం...





**కేసముద్రం వెలుతురు ఆగస్టు 26:**

కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో పలుస మౌనిక భర్త రాజు వయస్సు 30 సంవత్సరాలు ఇటీవల వ్యవసాయ భూమి లో కూలి పనికి వెళ్లి కలుపు తీస్తుండగా అక్కడికక్కడే గుండెపోటు రాగా హాస్పిటల్ కి తీసుకువెళ్ళ కుండానే మరణించిడం జరిగింది.. మౌనిక మృతి ఉప్పరపల్లి గ్రామం లో తీవ్ర విషాదాన్ని నిపింది..మౌనిక దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.. ఇట్టి విషయాన్ని నిన్న స్థానిక కాంగ్రెస్ నాయకులు, వార్డ్ సభ్యుల ద్వారా తెలుసుకున్న మండల అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు డీసీసీ అధ్యక్షులు శ్రీమతి శ్రీ ఉమా మురళీ నాయక్ గారితో కలిసి పలుస ఉమ పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుని, మనోధైర్యం కల్పించారు..మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి రూ,, 4000/– ఒక క్వింటా బియ్యం వితరణ చేసి చేయూత అందించారు.భవిష్యత్ లో మౌనిక పిల్లలకు ఎలాంటి కష్టం వచ్చినా,చదువుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమకు తెలియజేయాలి అని సూచించారు..కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని ఆమె తెలిపారు. ఆకుల వెంకటయ్య కుటుంబానికి క్వింటా బియ్యం వితరణ.. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన ఆకుల వెంకటయ్య కూడా గుండెపోటుతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి,1 క్వింట బియ్యం అందజేశారు. ఈ పరామర్శాలలో ఉమా మురళి నాయక్ గారి తో పాటు PACS వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి,ఆయూబ్ ఖాన్,తరాల వీరేష్ యాదవ్, బధ్యనాయక్, బాలునాయక్, సామల నర్సయ్య, కత ప్రభాకర్,ప్రభావతి, చారి, నాగన్న, కళాధర్,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బండారు గోపమ్మ,నూకల స్వర్ణలత,వచ్చాల సాంబయ్య,2వ వార్డు సభ్యులు జెనెగల అనిల్,8వ వార్డు సభ్యులు పలుస పద్మ వెంకన్న,9వ వార్డు సభ్యులు తండ సంపత్, యూత్ అధ్యక్షులు తండా శ్రీనివాస్,తండా వెంకన్న,బండారు శంకరయ్య,జోగు రాములు, ఉప్పలయ్య, రాములు,మంద విక్రమ్, టేకుల శ్రీకాంత్,పబ్బతి సారంగం,శ్రీనివాస్, చాగంటి రాములు, కొమ్మాకుల రమేష్, పలుస నగేష్,కంది సుధాకర్,ముదురుకోల సంతోష్,గై ప్రవీణ్, గుండా కార్తీక్,బండారు వేణు,ఎండి అల్లావుద్దీన్,నూకల యాకయ్య పాల్గొన్నారు.

# 22A నిషేధిత భూముల కుంభకోణంపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో సెక్షన్ 22A నిషేధిత జాబితా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త భూదందాకు తెరలేపిందని బీజేపీ శాసనస భాపక్ష (బీజేఎల్పీ) నేత శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ...గత కొద్ది రోజులుగా తెలంగాణలో 22A కింద లక్షల ఎకరాల భూములను చేరుస్తూ సాగిస్తున్న వేల కోట్ల రూపాయల అక్రమాలపై బాధితుల పక్షాన బీజేపీ నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. మంత్రులకు సంబంధించిన సంస్థలకే వేల కోట్ల విలువైన భూములు ఎలా బదలాయింపు అవుతున్నాయో ఆధారాలతో సహా అసెంబ్లీ వద్ద బయటపెట్టేందుకు వెళ్తే, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం చెప్పలేక తప్పించుకుని పారిపోయారని విమర్శించారు. ప్రజల సంక్షేమానికి ఉపయోగించాల్సిన అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలు, కుటుంబాల కోసం దుర్వినియోగం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ గారు, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ పల్నాటి వెంకట్ రెడ్డి గారు, నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్‌లు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు (2014కు ముందు) నిషేధిత జాబితాలో ఎన్ని ఎకరాల భూమి ఉంది? ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ఎన్ని లక్షల ఎకరాలు చేర్చారు? ప్రస్తుతం కొత్తగా ఎన్ని లక్షల ఎకరాలను 22A పరిధిలోకి తీసుకొచ్చారు? అనే అంశాలపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేసి ప్రజల ముందుంచాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి సర్వే నంబర్ల పేరుతో ప్రజలను గందరగోళానికి గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.ఈ భూముల వ్యవహారం వెనుక కుట్ర దాగి ఉందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడంపై స్పందిస్తూ — అధికారంలో ఉన్న ముఖ్యమంత్రే కుట్ర జరిగిందని బాధ్యతార హితంగా మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. ఆ కుట్ర చేస్తున్నదెవరో, దాని వెనుక ఉన్న నాయకులెవరో తేల్చి వారిపై ఎందుకు నిష్పక్షపాత విచారణ జరిపించడం లేదని ప్రశ్నించారు. స్వయంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి నియోజకవర్గంలోనే 42,000 ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో చేర్చారని సీఎం దృష్టికి తీసుకెళ్లినా సమాధానం లేదని చెప్పడాన్ని ఆయన గుర్తుచేశారు. నిజంగానే అక్రమాలు జరిగితే సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిస్తారా? సీబీఐకి అప్పగిస్తారా? లేక అఖిల పక్ష హౌస్ కమిటీ వేస్తారా? అని మహేశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా నిలదీశారు.గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ ద్వారా లక్షల కోట్ల రూపాయల కుంభకోణం జరి గిందని, దానిపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పి నెలలు గడుస్తున్నా ఆడిట్ నివేదికను ఎందుకు బహిర్గతం చేయడం లేదని ప్రశ్నించారు. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పి తీసుకొచ్చిన 'భూభారతి' కాంగ్రెస్ మంత్రులకు వజ్రహారంగా, మారిందని ఆరోపించారు. ఒకవైపు రాజ్యాంగ పరిరక్షణ, జవాబుదారీతనం గురించి రాహుల్ గాంధీ మాట్లాడుతుంటే, మరోవైపు తెలంగాణ నుంచి ధరణి, భూభారతి దోపిడీ సొమ్ము నెలకు దాదాపు రూ. 200 కోట్ల చొప్పున ఢిల్లీ అధిష్టానానికి మూటల రూపంలో చేరుతోందని అధికార పార్టీ ఎమ్మెల్యేలే బహిరంగంగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంలో జరిగిన అక్రమాలపై కాంగ్రెస్ అగ్రనేతలు, ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు తక్షణ మే జవాబు చెప్పాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.






# భూభారతి పేరుతో కాంగ్రెస్ సర్కార్ రియల్ ఎస్టేట్ దందా

- 22A నిషేధిత భూముల కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం
- పాలన గాలికొదిలేసి ప్రజల భూములను వేలం వేస్తూ ఖజానా నింపుకుంటారా? ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన రాంచందర్ రావు
- కూకట్‌పల్లి, ఆరుట్ల గ్రామాలతో పాటు శివారు ప్రాంతాల్లో 60-70% ప్రజలు 22A బాధితులే
- ధరణికి ముందున్న రికార్డులను పునరుద్ధరించి, నిషేధిత భూములను వెంటనే 'ఫ్రీ హోల్డ్' చేయాలని డిమాండ్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**

గత బీఆర్ఎస్ పాలనలో 'ధరణి', ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో 'భూభారతి' పేరుతో రాష్ట్ర ప్రజలను గందరగోళానికి గురిచేస్తూ తీవ్ర భయాందోళనలు సృష్టిస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. 1908 రిజిస్ట్రేషన్ చట్టంలోని 'సెక్షన్ 22A' (నిషేధిత భూములు) నిబంధనను ఒక పెద్ద భూతంలా చూపిస్తూ పేద, మధ్యతరగతి ప్రజల ఆస్తులను దోచుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని నిప్పులు చెరిగారు. ఈరోజు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కూకట్‌పల్లి, రంగారెడ్డి జిల్లాలకు చెందిన కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు, బాధితులు రాంచందర్ రావు గారిని కలిసి తమ ఆవేదనను తెలియజేశారు. కూకట్‌పల్లి వసంత్ నగర్ వంటి ప్రాంతాల్లో మిడిల్ క్లాస్ కుటుంబాలు కొనుగోలు చేసిన ఫ్లాట్లు, ఆరుట్ల గ్రామంలోని దాదాపు 1,100 ఎకరాల సాధారణ భూములు రాత్రికి రాత్రే 22A నిషేధిత జాబితాలోకి చేరడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.హైదరాబాద్ మహానగరంతో పాటు శివారు ప్రాంతాల్లో దాదాపు 60 నుంచి 70 శాతం మంది ప్రజలు ఈ 22A సమస్యతో ప్రత్యక్షంగా నష్టపోతున్నారని రాంచందర్ రావు గారు మండిపడ్డారు. పైసలు చెల్లించి రిజిస్ట్రేషన్లు పూర్తయిన భూములను కూడా ప్రొహిబిటెడ్ లిస్టులో పెట్టి ఎన్‌వోసీల (NOC) కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని, ప్రజలు ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేదని దుయ్యబట్టారు. పార్టీ జిల్లా అధ్యక్షుల భూములను సైతం 22A లోకి నెట్టారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని ధ్వజమెత్తారు.ప్రైవేట్ భూములను 22A నిషేధిత జాబితాలో చేర్చి, ఆపై వాటిని సర్కారు భూములుగా మార్చి, వేలం (Auction) వేసి ఖజానా నింపుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యంగా మారిందని రాంచందర్ రావు గారు ఆరోపించారు. ప్రభుత్వాలు ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగించాలి తప్ప, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయకూడదని గట్టిగా హెచ్చరించారు. ఐదేళ్లు అధికారం ఇచ్చింది ప్రజల రక్తం తాగడానికి, వారి ఆస్తులను లూటీ చేయడానికి కాదని సర్కారుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఈ సందర్భంగా రాంచందర్ రావు గారు ప్రభుత్వాన్ని సూటిగా డిమాండ్ చేశారు:**

2018 ధరణి నుంచి నేటి 2025-26 భూభారతి వరకు జరిగిన భూ లావాదేవీలు, 22A నిషేధిత భూముల వెనుక ఉన్న భారీ కుంభకోణంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో తక్షణమే న్యాయ విచారణ జరిపించాలి. ధరణికి పూర్వం ఉన్న రికార్డులను యథాతథంగా కొనసాగించాలి. సెక్షన్ 22A కింద ప్రొహిబిట్ చేసిన ప్రైవేట్, సాధారణ ప్రజల భూములన్నింటినీ తక్షణమే తొలగించి 'ఫ్రీ హోల్డ్' చేయాలి. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా రెవెన్యూ యంత్రాంగానికి ప్రభుత్వం వెంటనే స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి.ఇదే క్రమంలో, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలుకుతూ వీర సావర్కర్ వంటి మహనీయులపై అసత్య ప్రచారాలు చేయడాన్ని రాంచందర్ రావు తీవ్రంగా తప్పు పట్టారు. కాంగ్రెస్–ఎంఐఎంల రహస్య బంధాన్ని ప్రజలు గమనిస్తున్నారని, ప్రజా సమస్యలపై బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# శ్రీలంక–తెలంగాణ బౌద్ధ, సాంస్కృతిక, పర్యాటక బంధానికి మరింత ఊతం

- శ్రీలంక కళాకారులకు మంత్రి జూపల్లి సత్కారం.. సాంస్కృతిక మార్పిడికి ప్రోత్సాహం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**

శ్రీలంక–తెలంగాణ మధ్య బౌద్ధ, సాంస్కృతిక, పర్యాటక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, నాగపూర్ లోని దక్షిణ మధ్య సాంస్కృతిక కేంద్రం, సింగిడి సాంస్కృతిక సంస్థ సౌజన్యంతో ఇటీవల రవీంద్రభారతీలో నిర్వహించిన 4వ నృత్యంగాణ కార్యక్రమంలో శ్రీలంక సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించిన కళాకారుల బృందం బుధ వారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోమంత్రి జూపల్లి కృష్ణారావును కలిసింది. శ్రీలంక కళాకారుల బృందాన్ని ఈ సందర్భంగా సన్మానించారు.



**సాంస్కృతిక మార్పిడికి ప్రోత్సాహం**

శ్రంగిక ననయక్కర నేతృత్వంలోని శ్రీలంక కళాకారుల బృందం, సింగిడి సాంస్కృతిక సంస్థ డైరెక్టర్ విశ్వకర్మ డి.ఆర్.కే. ఆధ్వర్యంలో మంత్రి జూపల్లిని కలిసింది. శ్రీలంక సంప్రదాయ నృత్యాలను తెలంగాణ వేదికపై ప్రదర్శించడంపై మంత్రి అభినందనలు తెలిపారు.బౌద్ధం, సంస్కృతి, కళలు, వారసత్వం వంటి అంశాలు శ్రీలంక–తెలంగాణ మధ్య సుదీర్ఘ అనుబంధానికి ప్రతీకలని మంత్రి పేర్కొన్నారు. ఇరు ప్రాంతాల మధ్య సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

**నాగపూర్ దక్షిణ మధ్య సాంస్కృతిక కేంద్రం**

నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను డైరెక్టర్ ఆస్తా కార్లేకర్.. మంత్రి జూపల్లి కృష్ణారావుకు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి కేంద్రానికి సహకారం అందించాలని కోరగా.. మంత్రి సానుకూలంగా స్పందించారు. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాలతోనూ సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేసే కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని తెలిపారు.త్వరలోనే నాగపూర్‌లోని దక్షిణ మధ్య సాంస్కృతిక కేంద్రాన్ని సందర్శిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. సాంస్కృతిక మార్పిడి, కళాకారుల పరస్పర భాగస్వామ్యం, బౌద్ధ వారసత్వం, పర్యాటక అవకాశాలపై మరింత సహకారం పెంపొందించేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు.

# ఆయన ప్రజా సేవా ప్రస్థానం, సమాజ అభివృద్ధికి చేసిన కృషి స్ఫూర్తిదాయకం

- ప్రజాసేవ, సామాజిక న్యాయం, సామాజిక అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన డాక్టర్ బుసాని బాబు రావు వర్మ సేవలు అభినందనీయం ఎంతో ఆదర్శ వంతమైనవి
- మంత్రి పొన్నం ప్రభాకర్




హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో డాక్టర్ బుసాని బాబు రావు వర్మ శతజయంతి ఉత్సవాల ప్రారంభ కార్యక్రమం పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు , వి.హనుమంతరావు , మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ,బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, తదితరులు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ .. ప్రజాసేవ, సామాజిక న్యాయం, సామాజిక అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన డాక్టర్ బుసాని బాబు రావు వర్మ సేవలు అభినందనీయం ఎంతో ఆదర్శవంతమైనవి.. ఆయన ప్రజా సేవా ప్రస్థానం, సమాజ అభివృద్ధికి చేసిన కృషి స్ఫూర్తిదాయకం. డాక్టర్ బుసాని బాబు రావు వర్మ శతజయంతి ఉత్సవాలు 2026 ఆగస్టు 26 నుంచి 2027 ఆగస్టు 26 వరకు నిర్వహిస్తున్న సందర్భంగా ప్రభుత్వం తరుపున నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు.. బాబురావు గారి సేవలు, పోరాట స్ఫూర్తి భావిత రాలకు ఆదర్శం.సమాజంలో న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయడం మనందరి బాధ్యత.బాబురావు గారు సమాజ అభ్యున్నతి కోసం చేసిన సేవలు, పోరాటాలు చిరస్మరణీయం. వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా వారి చరిత్రను, ఆశయాలను నేటి తరానికి గుర్తు చేయడంతో పాటు, రాబోయే తరాలకు కూడా స్ఫూర్తిని అందించినట్లవుతుంది. ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం పోరాడిన ప్రతి మహనీయుడి సేవలను ప్రభుత్వం గౌరవిస్తూ, వారి చరిత్రను భావితరాలకు పరిచయం చేయడానికి కృషి చేస్తుంది. బాబురావు గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి మనం అందించే నిజమైన నివాళి. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ రంగాల ప్రతినిధులు పాల్గొన్నారు.






# పేదవాడి ఇంటి కోసం కేంద్రం నిధులు ఇవ్వకపోయినా వెనక్కి తగ్గం

- మార్చి 31 వరకు పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల చివరి బిల్లులను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉన్నా పేదల కోసం రూ.185 కోట్లు విడుదల చేశాం
- 15,475 మంది లబ్ధిదారుల ఖాతాల్లో చివరి బిల్లులు జమ చేసాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**

హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:

పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడంలో కేంద్ర ప్రభుత్వం సహకరించక పోయినా తెలంగాణ ప్రజా ప్రభుత్వం వెనక్కి తగ్గదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల కోసం ఏడాదిగా ఎదురుచూశామని, పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా కేంద్రం నుంచి విడుదల కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా 2014-23 వరకు దాదాపు పది సంవత్సరాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పేదల ఇండ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ఇండ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఇండ్లను మంజూరు చేయాలని అనేకమార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది.కేంద్రం నుంచి నిధులు వస్తాయన్న నమ్మకంతో ఇప్పటివరకు పూర్తయిన ఇళ్లకు సంబంధించిన చివరి బిల్లుల చెల్లింపును తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిని, కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ గారిని పలుమార్లు కలిసి తెలంగాణకు ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి కేంద్ర మంత్రి వచ్చిన సందర్భంలో, రెండు వారాల క్రితం పార్లమెంటు సభ్యులతో కలిసి నేను స్వయంగా కేంద్ర మంత్రి గారిని కలిసి విజ్ఞప్తి చేశాను. అయినప్పటికీ కేంద్రం నుంచి సానుకూల స్పందన రాలేదు.కేంద్రం నుంచి నిధులు వస్తాయని ఆశ పెట్టుకుని పేద ప్రజలను ఇంకా ఎన్నాళ్లు ఇబ్బంది పెట్టాలి? ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారుడు చివరి బిల్లు కోసం ఎదురు చూస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. కేంద్రం తన బాధ్యత నిర్వర్తించక పోయినా పేదవాడి బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం నిర్వర్తిస్తుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమాత్రం సహకరించక పోయిన కూడా పేదల సొంతింటి కలను నెరవేర్చడాన్ని ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్న 15,475 మంది లబ్ధిదారులకు రూ.185 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి వెల్లడించారు. మార్చి 31వ తేదీ వరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు చివరి బిల్లుల మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో గురువారం నాడు జమ అవుతాయని తెలిపారు. మిగిలిన వారికి కూడా విడతల వారీగా ఇస్తాం . ఇందులో ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు.దేశంలో మరే రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా ఇందిరమ్మ ఇంటికి రూ.5 లక్షల పూర్తి సబ్సిడీ అందిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని మంత్రి తెలిపారు.పేద కుటుంబాలకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసాన్ని కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, పేదలకు సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందనే ఆశతో ఇప్పటికీ ఉన్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం రాష్ట్రంలో గృహ నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పది సంవత్సరాలలో సంవత్సరానికి కనీసం పదివేల ఇండ్లను కూడా నిర్మించలేదు. పైగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. గత ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటివరకు సుమారు 2 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని చెప్పారు.

రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూన్ 2న ఆదిలాబాద్‌లో ప్రారంభించారని, సెప్టెంబర్ 15లోగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించారు.

# 'ఆ పరీక్ష ప్రశ్నపత్రాన్ని రూ.40 లక్షలకు అమ్మేశారు'..!

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గ్రూప్-బి పోస్టుల నియామక ప్రక్రియను మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (MPSC) రద్దు చేసింది. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన పరీక్షలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై ప్రాథమిక విచారణ అనంతరం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు.. ఈ పరీక్ష ప్రశ్నపత్రాన్ని రూ.40 లక్షల చొప్పున అమ్మేశారని ప్రతిపక్ష ఎన్సీపీ (ఎస్పీ) ఎమ్మెల్యే రోహిత్ పవార్ ఆరోపించారు.''రాష్ట్రవ్యాప్త ఏజెంట్ల నెట్‌వర్క్ ద్వారా ఒక్కో ప్రశ్నపత్రాన్ని రూ.40 లక్షలకు అమ్మేసినట్లు నాకు సమాచారం అందింది. ఈ విషయం కమిషన్‌కూ తెలుసు. కానీ.. ఒక్క అభ్యర్థికే ఆ ప్రశ్నపత్రం అందినట్లు చెబుతోంది. ఇది కమిషన్ విశ్వసనీయతకు సంబంధించిన అంశం. కమిషన్ ఛైర్మన్ నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలి'' అని రోహిత్ పవార్ డిమాండ్ చేశారు. మరోవైపు.. ఈ వ్యవహారంపై తాను సీఎం దేవేంద్ర ఫడణవీస్‌ను కలిశానని భాజపా ఎమ్మెల్యే అభిమన్యు పవార్ తెలిపారు. ప్రశ్నపత్రం లీక్‌ను సీఎం తీవ్రంగా పరిగణించారని, సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని చెప్పారు.



**నోటిలో దాచి.. 82 గ్రాముల బంగారం స్మగ్లింగ్..!**

పరీక్ష నిర్వహణకు ముందే ఒక అభ్యర్థికి ప్రశ్నపత్రం అందినట్లు పోలీసు విచారణలో ప్రాథమికంగా తేలిందని అంతకుముందు ఎంపీఎస్సీ వెల్లడించింది.

ఈ అంశం తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న అనంతరం నియామక ప్రక్రియను రద్దు చేయాలని నిర్ణయించినట్లు తెలిపింది.

# సరికొత్త హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్.. అప్రమత్తంగా ఉండాలి: సీపీ సజ్జనర్


**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**

నగరంలో సరికొత్త హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్ ముఠాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనర్ హెచ్చరించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీగా ఉండే ఆర్టీసీ బస్సులు, బహిరంగ ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లు, సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్న అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఈ ముఠాలు ఫోన్లను దొంగిలిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్‌ఫోన్లు వాడుతున్న వృద్ధులు, అమాయకులను మొదట గుర్తిస్తారని.. స్క్రీన్ లాక్ ఎలా ఓపెన్ చేస్తున్నారో వెనుక నిలబడి నిశితంగా గమనించి అనంతరం చోరీ చేస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఒకవేళ ఫోన్ లాక్ అయి.. పాస్‌వర్డ్ తెలియకపోతే వీరు అత్యంత చాకచక్యంగా 'సోషల్ ఇంజినీరింగ్' నాటకాలకు తెరలేపుతారని సీపీ చెప్పారు. ''బాధితుడు తన పోయిన ఫోన్‌కు కాల్ చేయగానే నిందితులు లిఫ్ట్ చేసి.. తాము బస్సు కండక్టర్/డ్రైవర్ అని, ఫోన్ బస్సులో దొరికిందని చెబుతారు. వచ్చే స్టాప్‌లో ఇచ్చేస్తామని నమ్మిస్తారు. ఆ తర్వాత వివరాలు సరిచూడాలనే నెపంతో బాధితుడితోనే స్క్రీన్ లాక్ పాస్‌వర్డ్ చెప్పించుకుంటారు. మరికొన్ని సందర్భాల్లో రోడ్డుపై ఫోన్ దొరికిందని.. వేరొకరు కూడా ఆ ఫోన్ తమదే అని క్లెయిమ్ చేస్తున్నారని



చెబుతారు. ఫోన్ మీదే అని రుజువు కావాలంటే స్క్రీన్ పాస్‌వర్డ్ చెప్పాలని నమ్మించి అన్‌లాక్ వివరాలు రాబడతారు.ఒకవేళ ఫోన్ పోయినట్లయితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత టెలికాం సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించి సిమ్ కార్డును బ్లాక్ చేయించాలి. వెంటనే బ్యాంక్ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలను తాత్కాలికంగా ఫ్రీజ్ చేయించాలి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన అధికారిక పోర్టల్ www.ceir.gov.inలో మొబైల్ IMEI నంబర్ నమోదు చేసి ఫోన్‌ను వెంటనే బ్లాక్ చేయించాలి. ఒకవేళ ఖాతా నుంచి డబ్బులు కట్ అయినట్లు గుర్తిస్తే వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలి.

ముఖ్యంగా ఇంట్లోని యువత తమ కుటుంబాల్లోని సీనియర్ సిటిజన్లు, వృద్ధులకు ఈ తరహా సరికొత్త నేరాల పట్ల అవగాహన కల్పించి, వారు ప్రయాణాల్లో ఫోన్లు వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండేలా చూసుకోవాలి'' అని సీపీ సూచించారు.


జనసేన
తెలంగాణ
JANASENA
TELANGANA
తెలంగాణ జనసేన పార్టీ
అధికార ప్రతినిధిగా
బాధ్యతలు ఇచ్చి గౌరవించిన
జనసేన పార్టీ అధినేత
శ్రీ పవన్ కళ్యాణ్ గారికి
మరియు
తెలంగాణ జనసేన పార్టీ
సభ్యులకు
ప్రత్యేక ధన్యవాదాలు
మీ నమ్మకం... మీ ప్రేమ...
మీ సహకారం... నా బలం...
జనసేన సిద్ధాంతాల కోసం,
తెలంగాణ ప్రజల కోసం
నిరంతరం పనిచేస్తాను.
జై జనసేన
జై తెలంగాణ
భారత్ మాతాకీ జై
హైందవి రెడ్డి పందెం
తెలంగాణ జనసేన పార్టీ అధికార ప్రతినిధి

# Hospital Consumables
of
# Siree , Marketed by S9

SIREE ENTERPRISES A Step Ahead | S9 CONSULTING TRUST AND SERVICE

Trusted Quality. Reliable Supply. Better Healthcare.





Siree Enterprises offers a comprehensive range of high-quality Hospital Consumables, carefully sourced for safety, performance, and reliability. Marketed by S9 Consulting.

## OUR PRODUCT RANGE

### SURGICAL & PROCEDURE KITS

1. HIV Kit 3pcs
2. HIV Kit 1 pcs
3. HIV Kit (Pinnacle)
4. LSCS Kit Campaign Design
5. LSCS Kit Campaign Eco
6. D&C Pack
7. Vaginal Hysterectomy Kit
8. Abdominal Hysterectomy Kit
9. Normal Delivery Kit
17. Laparoscopy Kit
20. Surgeon Gown
21. Surgeon Reinforced Gown XXL
24. Operating Pack
27. PCNL Drape
28. ENT Drape Kit (Rjy)

### MATERNITY & PATIENT CARE

10. Maternity Mat
11. Under Pad
12. Baby Wiping Sheets
13. Plain Sheet Large Sterile
14. Plan Sheet Small Sterile
15. Plastic Apron
16. Bed Sheet with Pillow Cover
47. Patient Gown Kit
48. Patient Gown

### STERILE DRAPES, GOWNS & WRAPS

22. Drape Sheet Sterile
23. Medium Drape with Adhesive
25. Absorbent Drape Pack of 2
26. Poly Bootleggings Pair
29. Wrap Sheet 20 x 20 cm 35GSM
30. Wrap Sheet 30 x 30 cm 35GSM
31. Wrap Sheet 35 x 35 cm 35GSM
32. Wrap Sheet 40 x 40 cm 35GSM
33. Wrap Sheet 50 x 50 cm 35GSM
34. Wrap Sheet 75 x 75 cm 35GSM
35. Wrap Sheet 90 x 90 cm 35GSM
36. Wrap Sheet 100 x 100 cm 35GSM
37. Wrap Sheet 120 x 120 cm 35GSM
38. Wrap Sheet 150 x 150 cm 35GSM
39. Safety Kit
45. Cling Drape
46. Camera Cover

### ORTHOPAEDIC & SPINAL

18. TKR Pack
19. THR Pack
40. Knee O Drape Pack
41. Hip U Drape Pack
52. Arthoscopy Pack
53. Lamino Spinal Pack

### CARDIAC & INTERVENTIONAL

42. CABG Kit Adult
43. C-Arm Cover 1 Piece
44. C-Arm Cover 2 Piece
49. Angioplasty Pack
50. TURP Drape

### ENT & OPHTHALMIC

51. Eye Drape with Pouch
54. ENT Pack
55. Ophthalmic Pack

### DRESSING & GENERAL KITS

56. Dressing Kits
57. ON OFF Kits

Submit Your Requirements via Google Form
Google Forms bit.ly/siree-order
Scan QR Code

PLACE YOUR ORDERS NOW!

All orders against Cash n Carry /delivery basis or online payment via Phonepe or Gpay to **98491 94366**

PhonePe | GPay

QUALITY YOU CAN TRUST | COMPETITIVE PRICING | TIMELY DELIVERY | DEDICATED SUPPORT | WIDE RANGE ONE-STOP SOLUTION

Partner with Siree , Trusted by S9 for a Healthier Tomorrow

YOUR TRUST — OUR — COMMITMENT ★★★



**K. A. KUMAR**
Founder & Lead Consultant
+91 98421 95398
www.s9consulting.in
# 18, Rd No.12, MLA Phase-IV, Jubilee Hills, Hyderabad - 500 033, Telangana, INDIA
Since – 2003

TRUST | SERVICE | IMPACT

+91 98421 95398 | rajdecca@gmail.com | www.s9consulting.in

Quality Products. Trusted Partner. Better Healthcare.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com